


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 7 ఫిబ్రవరి 2026

పేజీలు 10


# భక్తుల సేవే మహాద్భాగ్యం

**టీటీడీ నూతనఈఓ ముద్దాడ రవిచంద్ర**





**తిరుమల, మేజర్‌న్యూస్:**

శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే మహా ద్భాగ్యం కలగడం చాలా ఆనందంగా ఉందని టీటీడీ నూతన ఈఓ ముద్దాడ రవిచంద్ర తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఆయన శుక్రవారం ఉదయం టీటీడీ ఈఓగా బాధ్యతలు తీసుకు న్నారు. తరువాత టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందుగా ఆయన క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ వరాహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయం వద్దకు చేరుకున్నా రు. నూతన ఈఓకు అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం ఆయనకు వేద పండితులు వేదాశీర్వచనం

మిగతా 8లో




# మెట్టు ఉన్నతపాఠశాల ఆటస్థలం ఆక్రమణ అవాస్తవం

## రాజకీయాలే అసలు కారణం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:**

చిట్టమూరు మండలం మెట్టు ఉన్నత పాఠశాల ఆటస్థలం ఆక్రమణపై నేటి దినపత్రికసూర్యలో వచ్చిన కథనానికి మెట్టు గ్రామానికి చెందిన శానం రాజశేఖర్ రెడ్డి, హరితేజ రెడ్డిలు ఆటస్థలం ఆక్రమణ అవాస్త వమని, స్థానిక రాజకీయాలే అసలు కారణ మని గురువారం మేజర్‌న్యూస్ ప్రతినిధికి వివరాలు వెల్లడించారు. అనాధిగా తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని ఉద్దేశపూర్వకంగా కొందరిని అడ్డుపెట్టుకుని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఆటస్థలం ఆక్రమణ అంటూ కొందరు రాద్ధాంతం సృష్టిస్తున్నారని, తాతలకాలం నుండి తమ అనుభవంలో ఉన్నస్థలంలో 30 సంవత్సరాలుగా రేకులషెడ్లు నిర్మించుకుని వ్యవసాయ సంబంధిత అవసరాలకు వినియోగిస్తున్నామన్నారు. 2022లో పంచాయతీ తీర్మానం చేశామని బుకాయిస్తున్న వారు నోటీసులు, సమాచారం ఇవ్వకపోవడం వెనుక ఆంతర్యమేమిటన్నారు. గతంలో పాఠశాలకు రిజిస్ట్రేషన్ చేసి

మిగతా 2లో

## కాణిపాకం పీహెచ్‌సీ
# మెడికిల్ ఆఫీసర్, స్టాఫ్‌నర్సులపై విచారణ

**విధినిర్వహణలో సమయపాలన పాటించకుంటే కఠినచర్యలు**

**చిత్తూరు డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సుధారాణి హెచ్చరిక**




**ఐరాల, మేజర్‌న్యూస్:** ఐరాల మండలం పరిధిలో ఉన్న కాణిపాకం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిణిలు, కాంట్రక్టర్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు పనితీరుపై 2026 జనవరి 23 వతేది శుక్రవారం నేటి దినపత్రికసూర్య జాతీయతెలుగు దినపత్రికలో కాణిపాకం పిహెచ్‌సిలో వైద్యంకరువు" 2026 ఫిబ్రవరి 6వతేది శుక్రవారం కాణిపాకం పిహెచ్‌సిలో స్టాఫ్ నర్సులదే పెత్తనం వంటి అనే శీర్షికలు వెలువడిన సంగతి విదితమే. ఈశీర్షికలను చిత్తూరు జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ సుధారాణి స్పందించి కాణిపాకం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి సింధురా, స్టాఫ్‌నర్సులు మోహన ప్రియా, ఉమామహేశ్వరి, సుశీలను శుక్రవారం ఉదయం చిత్తూరు జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయానికిపిలిపించి విచారణ నిర్వహించారు. ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు సకాలంలో హాజరై విధులు సక్రమంగా నిర్వహించక పోయినా, పనితీరు మార్చు కొకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సుధారాణి హెచ్చ రికలు జారీ చేశారు. అంతేకాకుండా కాణిపాకం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే వైద్యాధికారిణిలు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది పిహెచ్‌సికి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వివిధ రకాల వ్యాధి గ్రహిస్తులు పట్ల మర్యాదగ పలకరించి వ్యాధి లక్షణాలు తెలుసుకొని తగిన వైద్య సేవలు అందించి వ్యాధి నిరోధక మందులు ఇచ్చి వైద్య సలహాలు సూచనలు ఇవ్వాలని జిల్లా వైద్య అధికారిణి ఆదేశించారు. అదేవిధంగా వైద్య అధికార్లు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది

మిగతా 2లో

# శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

**సమీక్షలో పాల్గొన్న మంత్రి ఆనం నారాయణరెడ్డి, తిరుపతి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10 వతేదీ నుండి ఫిబ్రవరి 23 వతేదీ వరకు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి శ్రీకాళ హస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10 వతేదీ నుండి ఫిబ్రవరి 23 వతేదీ వరకు జరుగుతాయి.

8 లో



# ఫైరింగ్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కళ్యాణి డాం పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో జరుగుతున్న ఫైరింగ్ క్యాంప్‌ను తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ కే వెంకటేశ్వర్ తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఇతర అధికారులు సందర్శించారు. శుక్రవారం ఉదయం



వారు పోలీసు శిక్షణ కళాశాలకు వెళ్లి పరిస్థితి సమీక్షించారు. పోలీసులు గన్ ఫైరింగ్ ఎలాంటి సందర్భాల్లో చేయాలి, ఎందుకు చేయాలి, తదితర అంశాల గురించి జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఫైరింగ్‌లో తీసుకోవాల్సిన మెలకుల గురించి ఎస్పి సుబ్బరాయుడు తెలిపారు. కల్యాణి డ్యాం పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లో జరుగుతున్న ఫైరింగ్ క్యాంప్ కార్యక్రమంలో అధికారులు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.





## వాకాడులో మండల సర్వసభ్య సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వాకాడులోని స్త్రీ శక్తి భవనంలో శుక్రవారం ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ అధ్యక్షతన వాకాడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొని మండలంలో నెలకుని ఉన్న సమస్యలపై మాట్లాడారు. మండలంలో హౌసింగ్ 'అబ్ధిదారుల ఎంపికలో భారిగా అవకతవకలు జరిగాయని మండల జడ్పీటీసీ సభ్యుడు రౌతురామకృష్ణ సమావేశంలో ఆరోపించారు. ఎన్నడూ లేని విధంగా ఈ సారి మండంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, రైతులు పంటలపై సకాలంలో ఎరువులువేసుకోలేక బాగా ఇబ్బంది పడుతున్నారని సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు భాస్కరరెడ్డి అధికారులపై మండిపడ్డారు. వరి కోతలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ధాన్యానికి గిట్టుబాటు కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జువ్వినట్టు సర్కపంచి మధురెడ్డి అధికారులను కోరారు. త్వరలో సర్పంచుల ఐదేళ్ళ కాలం ముగిస్తున్న సందర్భంగా చివరి సమావేశంగా మండల అభివృద్ధికి సహకరించిన ప్రజా ప్రతినిధులను ఎంపీపీ అనసూయమ్మ శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కొడవలూరు భక్తవత్సలరెడ్డి, వైస్ఎంపీపీ వెంకటరమణయ్య, తహసీల్దార్ సయ్యద్ ఇగ్బాల్, పరిపాలన అధికారి శ్రీనివాసులు,పలుశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రణాళికపై ఆర్‌డి సమీక్ష

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పురకాలక సంఘం పరిధజలో పట్టణ ప్రణాళికపై



ఆర్‌డిడిటిపి (రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) మదుకుమార్ సమీక్ష నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పట్టన పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పట్టణ పరిధిలో ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్షించారు. పురపాలికను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో టిపిఎ పవన్ టిపిఓ ప్రకాశ్, అధికారులు పెంచలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## విషపు గుళికలుతిని అపస్మారక స్థితిలో చిన్నారి

**వాకాడు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం కొత్తగుంట సమీపంలో రొయ్యల చెరువుల వద్ద కాపలా ఉంటున్న కె.సరేంద్ర, గంగమ్మ దంపతుల కుమార్తె జయశ్రీ(2) అనే చిన్నారి శుక్రవారం ఆడుకుంటూ విషపు గుళికలుతిని అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. వివరాల మేరకు రేణిగుంట ప్రాంతానికి చెందిన సరేంద్ర, గంగమ్మ దాదాపు ఏడాది కాలంగా నాయడుపేటకు చెందిన



లోకేంద్ర అనే రొయ్యల సాగ ఎదారుడికి కొత్త గుంట వద్ద గంటల వద్ద కాపలా ఉంటున్నారు. ఐతే భార్య భర్తలిద్దరు తన కుమార్తెను పూరిపాకలో వదిలి రొయ్యల గుంటలపై పనులు చేసుకుంటున్న సమయంలో చిన్నారి జయశ్రీ ఆడుకుంటూ అక్కడే ఉన్న విషపు గుళికలను తినేసింది. గమనించి తల్లిదండ్రులు హుటాహుటీన చిన్నారిని వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కొరకు 108 వాహనం ద్వారా గూడూరుకు తరలించారు. వాకాడు పోలీసులు వివరాలు నమోదు చేసి చిట్టమూరు పోలీసులకు అందజేసినట్లు తెలిసింది.

## పార్టీ కార్యకర్తకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రామలింగాపురం గ్రామం నందు యాక్సిడెంట్‌లో



కాలు కోల్పోయిన పార్టీ కార్యకర్త పోలిపాటి పోలయ్యకి శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆర్థిక సాయం అందచేశారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే అందించిన రూ.15 వేలు ఆర్థిక సహాయంను బాధితుని కుటుంబ సభ్యులకు గ్రామపార్టీ నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో లక్కుకృష్ణారెడ్డి (యూనిట్ ఇంచార్జి) ముమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి (బూత్ కన్వీనర్) గజ్జల మస్తానరెడ్డి (అధ్యక్షులు) కాంచని శ్రీనివాసులురెడ్డి (రైతు అధ్యక్షులు), కాంచని హరిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆడసనపల్లి బాలకృష్ణ, పోలీపాటి విజయ్ పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సాయం

**వాకాడు మేజర్‌న్యూస్:** ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు శుక్రవారం మండలంలోని బాలిరెడ్డిపాళెం పట్టాభిరామాలయంలో సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫల సరుకులతోపాటు ఆర్థిక సాయం అందజేశారు. దేవిరెడ్డి వసంత కుమార్రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులురామిరెడి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ, మధుకిరణ్ రెడ్డిల సౌజన్యంతో ఆర్థిక సాయం సంస్థ ప్రతినిధి దీవి అనంతాచార్యులు అందజేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో హేమంత కుమార్, సాయిబాబు, కిరణ్కుమార్ పాల్గొన్నారు.

## మెట్టు ఉన్నత పాఠశాల ఆట స్థలం ఆక్రమణ అవాస్తవం

(మొదటిపేజీ తరువాయి)

రికార్డుల్లో నమోదై ఉన్న మొత్తం 2.70 సెంట్ల భూమిని ఎక్కడ ఉందో చూపించగలరా అని ప్రశ్నించారు.సర్వే నెంబర్ 60/1లో పాఠశాలకు రిజిస్ట్రేషన్ చేసిన భూమిలో కాకుండా సర్వే నంబర్ 63/1లో భూమిని పాఠశాల నిధులతో అభివృద్ధికి ఖర్చు చేయడం న్యాయమైన పని కాదన్నారు. తమ ఆధీనంలో ఉన్న 40 అంకణాల స్థలం మినహా ఎటువంటి అభ్యంతరాలు లేవన్న వారం 2022లో అధికారులు తమ అనుభవంలో ఉన్న స్థలాలకు ఎంజాయ్మెంట్‌తో పాటు పలు ఆధారాలు ఉన్నాయన్నారు. రెండు నెలల క్రితం కుటుంబానికి చెందిన సుబ్బారెడ్డి మృతి చెందగా, సాయిరాం రెడ్డి పక్షవాతంతో కొంత కాలంగా మంచం పట్టారని ఇబ్బందుల్లో ఉన్న తమ స్థలాలలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కుట్రలకు తెర లేపడం మంచి పద్ధతి కాదన్నారు.ఇప్పటికే స్థానిక పంచాయతీ కార్యదర్శి, తహసిల్దార్,ఎంపీడీవోలకు గ్రామస్తుల నివేదిక,ఎంజాయ్మెంట్



పత్రం,పలు ఆధారాలను సమర్పించినట్లు తెలిపిన వారు ఇదే అంశంపై పలు ఆధారాలను జిల్లా కలెక్టర్, డీఈఓ, జిల్లా పరిషత్ సీఈఓలకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నామన్నారు. కాగా శుక్రవారం స్థానిక తహసిల్దార్ రామయ్య, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావులు క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించి, విచారణ చేపట్టారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు.

## కాణిపాకం పీహెచ్‌సీ మెడికిల్ ఆఫీసర్, స్టాఫ్‌నర్సులపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

విధినిర్వణలో సెల్‌ఫోన్‌లో కాల క్షేపం చేయకూడదని, ముగ్గురు స్టాఫ్ నర్సులు ఒక్కొక్కరు 8గంటలు విధులు నిర్వహించి రిలీవర్ వచ్చిన తరువాత విధులు నుంచి ఇంటికి వెళ్లాలని సూచించారు. వైద్య అధికార్లు ,స్టాఫ్ నర్సులు విధినిర్వహణలో పనితీరు మార్చు కోక పోతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోందని హెచ్చరించారు. ఇకమీదట కాణిపాకం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికార్లు, స్టాఫ్ నర్సులు, పైపత్రికల్లో వార్తలు వచ్చిన, ప్రజలు ఫిర్యాదులు, కానీ ఎటువంటి ఆరోపణలు వచ్చిన విచారణ నిర్వహించకనే తగుచర్యలు తీసుకొంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హెచ్ రికలు జారీ చేశారు. ఇప్పటికైనా కాణిపాకం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్య అధికార్లు స్టాఫ్ నర్సులు విధినిర్వహణలో పనితీరు ,ప్రవర్తన మార్చు కుంటారా లేదా అన్నది వేసి చూడాల్సి ఉంది.

## వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం... స్మగ్లర్ అరెస్టు



**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** వాహనంతో సహా ఎర్రచందనంను స్వాధీనం చేసుకుని స్మగ్లర్‌ను అరెస్టు చేసినట్లు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ తెలిపారు. తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఉస్తికాయలపెంట అడవికి సమీప ప్రాంతాల నుంచి వాహనంలో తమిళనాడు రాష్ట్రానికి ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్నట్లు అందిన రహస్య సమాచారం మేరకు రేంజ్ సిబ్బంది, బేస్ క్యాంపు, స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్లు ఉస్తికాయలపెంట బీట్ పరిధిలోని ప్రసాద్ నగర్ సమీపంలో కాపుకాస్తుండగా తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో అనుమానిత వాహనం రావడాన్ని గమనించి ఆపేందుకు ప్రయత్నించగా, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా యల్లమంద జంక్షన్ వైపు అత్యంత వేగంగా పారిపోయాడు. అప్రమత్తమైన అటవీ సిబ్బంది సినీ పక్కీలో వాహనాన్ని వెంబడించి, ఎస్‌వైబీ ఎల్లమంద మ్యాంగో మండి వద్ద వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో డ్రైవర్ వాహనం నుంచి దూకి పారిపోవడానికి ప్రయత్నించగా, సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. వాహనంతో సహా సుమారు రూ.35 లక్షల విలువ చేసే ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేశారు. అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంతో పాటు 763 కిలోల ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వాహనం, ఎర్రచందనం విలువ సుమారు రూ.35 లక్షలుగా అంచనా వేశారు. పట్టుబడిన నిందితుడు చిత్తూరు జిల్లా గుడిపాల మండలానికి చెందిన జే. పవన్‌గా గుర్తించినట్లు తెలిపారు. ఈదాడుల్లో ఎఫ్ఎస్ఓబి మునిస్వామి నాయక్, ఎఫ్‌బిఓలు కె.లక్ష్మీ ప్రసాద్, ఎంఎల్ సదాశివయ్య, వై. రాజేష్ కుమార్, జి.ప్రదీప్ చంద్, జే.బి. నిఖిల్, బేస్ క్యాంపు, స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## ఎర్రచదనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్‌లు అమలు

**ఎర్రచందనం ముద్దాయిలు ఇద్దరిపై పీడీ యాక్ట్**

**ఎర్రచందనం అక్రమ రవాణాపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం**

**పీడీ యాక్ట్ అమలుకు కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఉత్తర్వులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న కర్నాటక కు చెందిన నారాయణ స్వామి (48) తమిళనాడుకు చెందిన సయ్యద్ అబ్దుల్ లతీఫ్, ఎలియాస్ సేటు ఎలియాస్ సేటు బాయ్ (49)లపై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అములులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఏఎస్పీ జె. కులశేఖర్ మార్గ నిర్దేశకత్వంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ లు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇద్దరు ముద్దాయిలు నారాయణ స్వామి, సయ్యద్ అబ్దుల్ లతీఫ్ ఎలియాస్ సేటు ఎలియాస్ సేటు బాయ్ లపై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



వీరిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. వీరిద్దరూ ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితులను కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

## ఆర్థోలో అత్యాధునిక వైద్యం : డాక్టర్ హరీష్ రెడ్డి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆర్థో వైద్య విధానంలో అత్యాధునిక నైపుణ్యంతో కూడిన చికిత్సను అందించడం జరుగుతుందని ప్రముఖ ఆర్థో స్పెషలిస్ట్ హరీష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని కొంగారెడ్డిపల్లి ఓవర్ బ్రిడ్జ్ సమీపంలో హూప్ హాస్పిటల్ ను ప్రారంభించారు. హరీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానంలో అనేకమంది 40 సంవత్సరాలు పైబడిన వారిలో చాలావరకు మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారని, గతంలో మోకాళ్ళ ఆపరేషన్, నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స పొందిన పేషెంట్లు మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు విశ్రాంతి తీసుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అమెరికా నుంచి తీసుకుని వచ్చిన అత్యాధునిక యంత్రం ద్వారా చేసి చికిత్సతో రోగి మోకాళ్ళ ఆపరేషన్ చేసుకున్న రెండు గంటలలో నడుచుకుంటూ ఇంటికి వెళ్లిపోవచ్చని తెలిపారు.



## నేడు ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వి ఎస్టి అండ్ ఎన్ఎంఎం, పద్మావతి మహిళా వర్సిటీ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ స్టేక్ హోల్డర్స్ ఫర్ నేషన్‌వైడ్ రూల్ అవుట్ ఆఫ్‌పై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ శనివారం సావేరి సెమినార్ హాల్లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎంఎం ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులు ఎన్సిటిఈ ఎస్ హెచ్ జ్ఞానేంద్ర కుమార్, విసి ఉమ, డీఈఓ కేవిఎన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ వర్క్ షాప్‌లో ఎస్సీఈఆర్టీ సభ్యులు, డైట్, ఏపీ నుండి నవోదయ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ పాఠశాలలు, స్టేట్ ఎఫ్లియేటెడ్ పాఠశాలల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ చంచల్ మల్హోత్ర ఎన్సిటిఈ సభ్యులు ప్రొఫెసర్ టీజీ అముథవల్లి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ వీరి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

## వండర్ కిడ్స్ విద్యార్థులు ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అవిలాలలోని వండర్‌కిడ్స్ ఆక్టివిటీ బేస్ట్ స్కూల్ విద్యార్థులు యునైటెడ్ ఓల్డ్ రికార్డ్స్‌లో అద్భుత ప్రతిభను చాటారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో వండర్ కిడ్స్ పాఠశాల నుంచి 25 మంది విద్యార్థులు నాన్ చాకు పెర్ఫార్మెన్స్ పాల్గొన్నారు. శుక్రవారం వండర్ కిడ్స్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఓల్డ్ రికార్డ్స్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ రవికుమార్ నాగిశెట్టి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి శారీరక, మానసిక దృఢత్వం ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఇలాంటి పోటీలు తరచూ నిర్వహించాలని, ప్రతి విద్యార్థి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులను శిక్షణ ఇచ్చిన కరాటే కోచ్ అనిల్‌ను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అప్సా జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు, కరాటే కోచ్ అనిల్, డాక్టర్ పి.నవీన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో సినీ నటి మీనాక్షి చౌదరి



**తిరుమల, మేజర్‌న్యూస్:** శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేక సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆమెకు టీటీడీ అధికారులు వైకుంఠం వద్ద స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో ఆలయ అధికారులు పట్టు వస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## 32 మంది విద్యార్థులు డీబార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో శుక్రవారం జరిగిన పలు కోర్సులకు సంబంధించిన యూజీ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ కు పాల్పడిన 32 మంది విద్యార్థులను ఇన్విజిలేషన్ అధికారులు డీబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి రాజా మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు.

## కళ్ళంను ధ్వంసం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రైతులు తమ ఆరుగాలం పండించిన పంటను నూర్పిడి చేసుకోవడానికి ఎండ పెట్టుకోవడానికి వాడుకునే కళ్ళమును ధ్వంసం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ కొర్లగుంట నరసింహ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఉప్పులంక గ్రామస్తులు ఎంపీడీవో పులిరాం సింగ డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాషకు శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు వారు మాట్లాడుతూ సుమారు 12 సంవత్సరాల క్రితం వాటర్ షెడ్ పథకం కింద నిర్మించిన కళ్ళమును జెసిబితో ధ్వంసంచేశారని అన్నారు. ప్రభుత్వాస్తులు ధ్వంసం చేస్తుంటే అడ్డుకున్న గ్రామస్తులపై దూషణలకు దిగాడని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకుని కల్లాన్ని పునరుద్ధరించాలని గ్రామస్తులు అధికారులను కోరుకున్నారు.



# ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థుల్లో అవగాహన పెంచండి

### విద్యార్థులకు హ్యాబిట్ కార్డులు పంపిణీ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఘనవ్యర్థాల నిర్వహణపై



పాఠశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సౌజన్యంతో ఐటీసీ అండ్ ఏజీఎస్ వావ్ సంస్థల ఆధ్వర్యంలో నగరపాలక పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ ఘనవ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప్రత్యక్ష కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థి చేత ఘన వ్యర్థాలను రోజు వారీగా సేకరించి పాఠశాలలో వాటిని సేకరించాలన్నారు. రోజువారి కార్యక్రమాలపై "హ్యాబిట్‌కార్డు"లో పిల్లల తల్లిదండ్రుల చేత నమోదు చేయించాలన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐటీసీ ఏజీఎస్ ద్వారా నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో రోజువారి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరుగుతుందన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛత అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా గృహాలతో, పాటు పరిసరాలు పరిశుభ్రంగా మారుతుందన్నారు. వ్యర్థాలనిర్వహణ, హ్యాబిట్‌కార్డ్ నమోదు, విద్యార్థుల రోజువారి కార్యక్రమాలపై ఐటిసి, సీజీసీ నంబర్ సెక్రెటరీ గోపాలకృష్ణమూర్తి అవగాహన కల్పించారు. హ్యాబిట్ కార్డు, పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈఓ సెల్వరాజ్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# జీ తెలుగులో నేటి నుంచి కొత్తగా ఆట సీజన్ ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న జీ తెలుగు ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావడంలోనూ ముందుంటుందని ఆ కంపెనీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. తెలుగు టెలివిజన్ చరిత్రలో అత్యంత ఆదరణ పొందిన డ్యాన్స్ రియాలిటీ షో జీ తెలుగు ఆట ఈ కార్యక్రమంతో ఎందరో ప్రతిభావంతులైన డ్యాన్సులను వెలుగులోకి తీసుకొచ్చిన జీ తెలుగు ఆట సరికొత్త సీజన్తో మరొకసారి ప్రేక్షకుల ముందుకు రాబోతుందన్నారు. బుల్లితెర పాపులారి షో ఆట సరికొత్త సీజన్ శనివారం ప్రారంభం కానుందన్నారు. అలాగే ప్రతి శని, ఆది వారాలలో రాత్రి 9 గంటలకు, జీ తెలుగులో ఫిబ్రవరి 5 నుంచి ప్రతి గురు, శుక్రవారం కొత్త ఎపిసోడ్స్ టీవీ కంటే 48గంటల ముందే మనజీఫైవ్‌లో ప్రసారమవుతాయన్నారు. ఈ సీజన్‌కు యాంకర్, వ్యాఖ్యాతగా సుధీర్ వ్యవహరించనున్నారు. ఆటో టైటిల్ కోసం నలుగురు మెంటర్స్ కావ్య, విష్ణుప్రియ, వంశీ, సమీరా భరద్వాజ్ మార్గదర్శకత్వంలో 16మంది ప్రతిభావంతులు పోటీ పడనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నటి రాధికా శరత్‌కుమార్, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్, నిహారిక కొనిదెల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించినట్లు తెలిపారు. అద్భుతమైన ప్రదర్శనలు భావోద్వేగా క్షణాలతో అద్యంతం ఆసక్తికరంగా సాగనున్న ఈ కార్యక్రమం ప్రేక్షకులను ఎంతగానో అలరించేందుకు జీ తెలుగు వేదికగా ప్రసారం కానుంది.

## బడ్జెట్ దేశ అభివృద్ధిని నిర్ణయించే సాధనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బడ్జెట్ అనేది కేవలం ఆర్థిక పత్రం మాత్రమే కాదు, దేశ అభివృద్ధి దిశను నిర్ణయించే ముఖ్యమైన సాధనమని ఎస్వీయూ ఎకనామిక్స్ విభాగం మాజీ ప్రొఫెసర్ కెఎం నాయుడు తెలిపారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన 2026 27 బడ్జెట్ పై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని ఉద్దేశంతో శుక్రవారం యాన్ అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్" అనే అంశంపై విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. విద్యార్థులు కేంద్రం ప్రకటించిన బడ్జెట్ను ఎలా అర్థం చేసుకున్నారో దాని ప్రభావాలు ఏంటి అనే అంశాలపై తమ అభిప్రాయాలను విశ్లేషణాత్మకంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌పై అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని, ముఖ్యంగా ఆర్థిక శాస్త్రం, వాణిజ్యం, మీడియా రంగాలకు చెందిన విద్యార్థులు బడ్జెట్‌ను సమగ్రంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం పోటీలలో ప్రతిభ చూపిన నలుగురు విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీలకు మహిళా అధ్యయన విభాగానికి చెందిన డా. పి.నీరజ, ప్రొ.కాత్యాయనీ, డా.పద్మావతి, డా.రూప న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.



## తప్పు ఒప్పుకునే వరకు తమ పోరాటం ఆగదు: జనసేన నగర అధ్యక్షుడు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శ్రీవారికి అత్యంత ప్రీతికరమైన లడ్డు తయారీలో కల్తీ నెయ్యిని సరఫరా చేసిన విషయంలో సూత్రధారులు, పాత్రధారులు వారి తప్పు ఒప్పుకుని క్షమాపణలు చెప్పే వరకు జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నుంచి కార్యకర్త వరకు తమ పోరాటం ఆగదని జనసేన తిరుపతి నగర అధ్యక్షుడు రాజారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది భక్తులు అత్యంత భక్తితో ప్రేమతో స్వీకరించే లడ్డులో కల్తీ జరిగి అపవిత్రం అయిందనే ఉద్దేశంతో తమ అధినేత దీక్ష చేసి కాలినడకన తిరుమల చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకుని క్షమాపణలు కోరడం జరిగిందన్నారు. అయితే 2019 నుంచి 2024 వరకు వైసిపి లక్ష్యం ఒకటే అని, అది తిరుమల పవిత్రతను దెబ్బతీయటమే అని మండిపడ్డారు. కాబట్టి రథం కాల్చడం, శ్రీరాముడి విగ్రహం తల నరకడం, కనకదుర్గమ్మ ఆలయంలో వెండి ఆభరణాలు చోరీ చేయడం, పిఠాపురంలో ఆలయాలపై దాడి చేయడం లాంటివి అన్నారు. అదే కాకుండా ప్రపంచ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానానికి చైర్మన్లుగా హిందువులను కాకుండా తన సొంత మనుషులు అయిన వైవి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను చైర్మన్లుగా నియమించారని దుయ్యబట్టారు. తాము మహాపాపం చేశామని తెలిసినా, వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి నుంచి ముఖ్యనేతల వరకు కనీసం పశ్చాత్తాప పడకుండా ఆ తప్పును ఎత్తి చూపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పై ఎదురు దాడి చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ విచారణతో పాత్రధారులతో పాటు సూత్రధారులు కూడా బయటకు వస్తారని చట్టం వేసే శిక్షతో పాటు ఆ శ్రీవారు వేసే శిక్ష నుంచి ఎవరు తప్పించుకోలేరని స్పష్టం చేశారు. సమావేశంలో జనసైనికులు బాబ్జి, రాజేష్ ఆచారి, సుమన్ బాబు, తిరుత్తని వేణుగోపాల్, ఆముదాల వెంకటేష్, ఆది, మునస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.



## మీడియా నిష్పక్షపాతంగా పనిచేయాలి

**– జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**– మంత్రి, ప్రభుత్వ విప్ వి.ఎం.థామస్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చేతులు మీదుగా జీ3 న్యూస్, టీవీ సెవెన్ ప్రారంభం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మీడియా నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా ఇఅజూజూన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. చిత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన జీ3 న్యూస్, జీ3 వార పత్రిక, టీవీ సెవెన్ లను జీడీ నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వి.ఎం. థామస్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ లు ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, పుంగనూరు ఇన్చార్జి చల్లా బాబు రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇతర ప్రముఖులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి జీ3 న్యూస్, వారపత్రిక, టివీ సెవెన్ లను, లోగో, స్టూడియో, న్యూస్ రూం లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్చార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత వేగవంతమైన ప్రపంచంలో మీడియా పాత్ర, పరిధి పెరిగిందన్నారు. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే పత్రికలు, ఛానల్ లకు మనుగడ సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోందన్నారు. చిత్తూరులో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు ఇప్పుడు కనిపిస్తున్నాయని.. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు రూపురేఖలు మారుతుందన్నారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వి.ఎం.థామస్ మాట్లాడుతూ... న్యూస్ చానల్స్, వారపత్రికలు పారదర్శకంగా చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసినప్పుడే ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. న్యూస్ ఛానల్ లు, పత్రికలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. స్థానిక ప్రజలను దృష్టిలో పెట్టుకొని, వారి సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.



## తిప్పినాయుడు పల్లిలో ఏనుగులు హల్ చల్

**భయం గుప్పెట్లో మండల వాసులు**
**గ్రామాల్లోకి చొరబడకుండా చర్యలు**
**తీసుకుంటున్న అటవీ సిబ్బంది**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలంలో ఏనుగుల సంచారం సాగుతున్నట్లు సమాచారం వ్యాప్తి చెందడంతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రాంతానికి ఏనుగులు చేరుకుంటాయో అని ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. తిప్పినాయుడు పల్లి లో జంట ఏనుగులు శుక్రవారం హల్ చల్ చేసినట్లు స్థానికులు చెప్పారు. స్థానికుల కథనం మేరకు తిప్పినాయుడు పల్లి గ్రామ పరిసరాల్లో జంట ఏనుగులు కనబడడంతో ఫారెస్ట్ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. సమాచారం మండల వ్యాప్తంగా వ్యాపించడంతో కొంతమంది ఏనుగులను చూడడానికి ఎగబడ్డారు. మరి కొంతమంది ఏనుగులు దాడి చేస్తాయో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. జంట ఏనుగులు ఉన్నట్లు స్థానికులు అటవీ శాఖ అధికారులకు తెలియజేశారు. జంట ఏనుగులు మండలంలో ఎప్పుడు ఏ ప్రాంతానికి వెళ్తాయో నన్న భయం మండల వాసులకు పట్టిపీడిస్తోంది. రాత్రులందు ఏ గ్రామానికి వస్తాయోనని ప్రజలు భయపడుతున్నారు. తిప్పినాయుడు పల్లి లో ఏనుగుల సంచరిస్తున్న విషయాన్ని తెలుసుకున్న అటవీశాఖ అధికారులు, స్థానిక రెవెన్యూ, ఎంపీడీవో స్థాయి అధికారులు ప్రజలకు గట్టి సూచనలు ఇచ్చారు. తిప్పినాయుడు పల్లి గ్రామంలోకి ఏనుగులు చొరబడకుండా ఉండడానికి ఫారెస్ట్ అధికారులతో కలిసి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మండలంలో నుంచి ఏనుగులు ఎప్పుడు వెళ్ళిపోతాయోనని ప్రజలు భయంతో ఎదురుచూస్తున్నారు.







### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

**– కలెక్టర్ కార్యక్రమానికి సునామీల వచ్చిన అర్జీదారులు**

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం తాహ సిల్దార్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ గారు సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొరపాటి శంకర్ రెడ్డి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అర్జీదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ప్రజల నుంచి వచ్చిన అర్జీల సంఖ్యను చూసిన జిల్లా కలెక్టర్ ఎంపీడీఓపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇంత మంది అర్జీదారులు ఉన్నారంటే మీరు ఇప్పటివరకు ఏం చేస్తున్నారు.అంటూ ఎంపీడీఓను కలెక్టర్ ప్రశ్నించారు.గ్రామ, మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించక పోవడమే ప్రజలు నేరుగా కలెక్టర్ వద్దకు రావడానికి కారణమని ఆయన స్పష్టం చేశారు.ప్రజా సమస్యలను కార్యాలయాల్లోనే పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని, ప్రజలను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అర్జీదారులతో నేరుగా మాట్లాడి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఎంపీడీఓకు సూచించారు.మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలను పైస్థాయికి నెట్టివేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు.

### ప్లాస్టిక్ వ్యర్థాల రహిత గ్రామాలే లక్ష్యంగా చిట్టమూరుకు స్వచ్ఛ రథం పంపిణీ

**చిట్టమూరు మేజర్ న్యూస్:** గ్రామాలను ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆ మేరకు చిట్టమూరుకు స్వచ్ఛ రథాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం అందజేసినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.స్వచ్ఛ రథం పేరుతో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ప్లాస్టిక్ వస్తువులు సహా ఐరన్,అట్టపెట్టెలు,పనికిరాని వస్తువులను తీసుకుని బదులుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నారు. వాటర్ బాటిళ్లు, పాలిథీన్ సంచులు,పాడైన ప్లాస్టిక్, ఇంట్లో పనికిరాని వాటిని బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా స్వచ్ఛరథం ద్వారా సేకరించి,పిల్లలకు,ఇంటికి అవసరమైన నిత్యావసర వస్తువులను సైతం పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా చిట్టమూరు మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు,స్థానిక అధికారులు పలువురు పాల్గొన్నారు.



### గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ఎఫిషియన్సీలో గోల్డ్ అవార్డు అందుకున్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** కేఎల్ డీమ్డ్ యూని వర్సిటీ గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ఎఫిషియన్సీ విభాగా లలో అకాడమిక్ రంగంలో ప్రతిపక్కగాను ప్రతిష్టాత్మకంగా ఐసిసి గోల్డ్ అవార్డును అందుకున్నట్లు వారి ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. ఈ అవార్డును భారతీయ వాణిజ్యమండలి కేంద్ర నూతన పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ డెలైట్ సహకారంతో నిర్వహించిన ఆరవ గ్రీన్ పూజ ఎనర్జీ ఎఫిషియన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రదానం చేసినట్టు చెప్పారు. పురస్కారం ఢిల్లీలో నిర్వహించిన 14వ గ్రీన్ ఎనర్జీ సమ్మిట్ డాన్ ఆఫ్ సందర్భంగా ప్రధానం చేయబడిందని చెప్పారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ తరపున రిజిస్ట్రార్ డాక్టర్ కే సుబ్బారావు ఈ అవార్డును స్వీకరించారు ఇది యూనివర్సిటీ స్థిరమైన అభివృద్ధి స్వచ్ఛమైన శక్తి నాయకత్వ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని కొనియాడారు. అనంతరం కేఎల్ డిమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్రి కోనేరు లక్ష్మణ్ హాఫీష్ మాట్లాడుతూ స్థిరత్వం అనేది ఒక విడి పరిచిన కార్యక్రమం కాదని అది విద్యా పరిశోధన సమస్త గత ఆచరణలో భాగంగా ఉండాల్సిన సమిష్టి బాధ్యత అని చెప్పారు. అంతర్జాతీయ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను అర్థవంతమైన థర్డ్ పార్ట్ అందించాలని మా సంకల్పాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. ఈ గౌరవం యూనివర్సిటీ నాయకత్వం అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు సిబ్బంది సమిష్టి కృషికి ప్రతిబింబమని చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా ఈ నిరంతర కృషికి ఫలితంగా కేఎల్ డిం డి యూనివర్సిటీ అనేక జాతీయ రాష్ట్ర స్థాయి పురస్కారాలను సైతం అందుకుందని వాటిలో గ్రిహ ఫైవ్ స్టార్ గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ సిఐఐ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్ గా గుర్తింపు ఆల్ ఇండియా స్మార్ట్ క్యాంపస్ వాటర్ సస్టైనబులిటీ అవార్డు, ఎఫిషియన్సీలో అకాడమిక్ ప్రతిభకు ఐసీసీ గోల్డ్ అవార్డులు ఉన్నాయని పేర్కొన్నారు.




## యువత వికసిత్ భారత్ వైపు పయనించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించుకుని యువత వికసిత్ భారత లక్ష సాధన వైపు పయనించాలని యూజీసీ సెక్రటరీ, ప్రొ.మనీష్ జోషి అన్నారు. యుజిసి గ్రాంట్ కమిషన్ పద్మావతి మహిళా వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో వికసిత్ 2026 పరిశ్రమజ్ఞానం అప్రెంటీస్‌షిప్ స్కిల్లింగ్ వైపు అడుగులు అనే అంశంపై యూజీసీ దక్షిణ జోన్ (ఆంధ్రప్రదేశ్) జోనల్ సదస్సు శుక్రవారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా, గౌరవ అతిథిగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ విజయభాస్కరరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొ.మనీష్ జోషి మాట్లాడుతూ వికసిప్ భారత్ లక్ష్యసాధన వైపు యువతను నడిపించేందుకు అప్రెంటిషిప్ ఎంబడెడ్ డిగ్రీ ప్రోగ్రాం గైడెన్స్ విద్యాసంస్థలలో అమలు చేసి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కనిపించడంలో మరొకరితో పరస్పరం ఉపయోగపడుతుందన్నారు. అప్సి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ విజయభాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పలు కొత్త ప్రణాళికలను ఎంట్రప్రె న్యూర్స్ అభివృద్ధి చేయడంలో వ్యవస్థాపన రూపకల్పన చేస్తోంద న్నారు. తద్వారా పారి శ్రామిక వేత్తలుగా తయారైఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని, ఇండస్ట్రీ లీడర్స్ గా తయారవ్వాలని, స్టార్ట్ అప్స్ ని ఇంకా ఎక్కువగా చేయాలని కోరారు. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ మాట్లాడుతూ ఎన్ఈపి ట్వంటీ ట్వంటీ రిఫార్మ్స్ ను అమలు చేయటం ఇండస్ట్రీ అకడమియ అనుసంధానం స్వయంప్లస్ మాడ్యూల్స్ రూపకల్పన, కో క్రియేషన్ ఆఫ్ కరికులం వంటి ముఖ్య అంశాల పైన ఉపయోగకరమైన అర్థవంతమైన చర్చలు జరిపి ఈ ఏఈడిపి ప్రోగ్రాంను అమలు చేయడంలో సఫలీకృతం అవటం కోసం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అన్నారు. మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్ ఉష మాట్లాడుతూ పాల్గొన్న వాళ్ళందరూ వారి వారి ఏఈడిపి అనుభవాలను ఇతరులతో పంచుకొని ఒక రోడ్ మ్యాప్ ని క్రియేట్ చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్ట్స్ సైన్స్ కామర్స్ వంటి సబ్జెక్ట్ లపై బ్రెయిన్ స్ట్రాంగ్ సెషన్స్ జరీకి జరిగి అవి ఒక్క అర్థవంతమైన ప్రజెంటేషన్ పార్టిసిపెంట్ చేయడం వల్ల ఎలాంటి మార్పులు చేర్పులు చేయవచ్చు మాడ్యూల్స్ రూపకల్పనకు రోడ్ మ్యాప్ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో యూజీసీ సంయుక్త కార్యదర్శి డా. అవిచల్ కపూర్, దక్షిణ జోన్ ఏపీ లోని విశ్వవిద్యాలయాలు, స్వయంప్రతిపత్తి కళాశాలల నుంచి అకడమిషియన్లు, సదస్సు కోఆర్డినేటర్స్ ప్రొ విద్యావతి, ప్రొ శోభారాణి పరిపాలనాధికారులు పాల్గొన్నారు.





# దేశవ్యాప్తంగా సిజేరియన్ డెలివరీల పెరుగుదలపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి నేడు పార్లమెంట్‌లో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ డెలివరీలు అధికంగా జరుగుతున్న అంశంపై కీలక ప్రశ్న లేవనెత్తారు. ఇది తల్లులు, శిశువులు, వారి కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్న ప్రజా సమస్య అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ లోక్‌సభలో సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, గత కొన్ని సంవత్సరాలుగా దేశంలో సిజేరియన్ డెలివరీలు గణనీయంగా పెరిగాయి. 2008–09 సంవత్సరంలో సుమారు 10 లక్షల సిజేరియన్ డెలివరీలు నమోదు కాగా, 2024–25 నాటికి ఈ సంఖ్య 54 లక్షలకు పైగా పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. అయితే మొత్తం ప్రసవాల సంఖ్యలో పెద్దగా మార్పు లేకపోయినా, సిజేరియన్ డెలివరీల వాటా మాత్రం వేగంగా పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని స్పష్టం చేసింది. ఈ పెరుగుదల ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎక్కువగా కనిపిస్తున్నట్లు ప్రభుత్వం అంగీకరించింది. సిజేరియన్ డెలివరీలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తల్లి వయస్సు ఎక్కువగా ఉండటం, ఒకేసారి జంట లేదా ఎక్కువ గర్భధారణలు, శిశువుకు ఇబ్బందులు ఏర్పడటం, గతంలో సిజేరియన్ జరగడం, ప్రసవం ఆలస్యం కావడం, ప్లాసెంటా సంబంధిత సమస్యలు వంటి వైద్య కారణాలతో పాటు, కొన్ని సందర్భాల్లో రోగులు లేదా వారి కుటుంబ సభ్యుల అభిరుచులు కూడా నిర్ణయంపై ప్రభావం చూపుతున్నాయని తెలియ జేశారు. అనవసర సిజేరియన్ డెలివరీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సిజిహెచ్‌ఎస్ పరిధిలో ఉన్న ఆసుపత్రులు సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల నిష్పత్తిని ప్రజలకు స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో లక్ష్య కార్యక్రమం ద్వారా సిజేరియన్ డెలివరీలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహిస్తున్నామని, ప్రసవ సేవలపై డేటా పర్యవేక్షణను మరింత బలోపేతం చేశామని వివరించారు. గ్రామీణ , దూర ప్రాంతాల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేందుకు నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, ప్రసవం సహజ ప్రక్రియ అని, వైద్య అవసరం ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ జరగాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసరంగా జరుగుతున్న సిజేరియన్ డెలివరీల వల్ల ప్రజలపై ఆర్థిక భారం, ఆరోగ్యపరమైన ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తడం ద్వారా ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. తల్లి, శిశువుల ఆరోగ్యం దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ప్రభుత్వ పర్యవేక్షణ, ప్రజల అవగాహన, బాధ్యతాయుత వైద్య సేవలు అత్యంత అవసరమని ఆయన అన్నారు.

## తిరుపతి రూరల్ మండల ఎంపీపీగా మాధవరెడ్డి బాధ్యతల స్వీకరణ

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ)గా వైస్ ఎంపీపీ––2 మాధవరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ సీఈవో వి. రవికుమార్ నాయుడు ఈ సంబంధిత ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుత ఎంపీపీ మూలం చంద్రమోహన రెడ్డి, వైస్ ఎంపీప యశోధలు వ్యక్తిగత కారణాలతో ఆరు నెలలపాటు సెలవుపై వెళ్లిన నేపథ్యంలో, ఏపీ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎంపీపీ అధికారాలను మాధవరెడ్డికి వికేంద్రీకరించారు.



# బోధనేతర సిబ్బంది బలమైన పరిపాలనా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు

**– ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**
**– ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయి బోధనేతర సిబ్బంది తొలి సెమినార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయంలో గురువారం "సంస్థాగత అభివృద్ధిలో బోధనేతర సిబ్బంది పాత్ర" అనే అంశంపై రాష్ట్రస్థాయి బోధనేతర సిబ్బంది సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించింది. విశ్వవిద్యాలయం ఆవిర్భావం తర్వాత ఇదే తొలిసారి రాష్ట్రస్థాయిలో బోధనేతర సిబ్బందికి ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంగా ఇది చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, సంస్థాగత అభివృద్ధి మరియు ఉద్యోగ సంక్షేమంపై తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై బోధనేతర సిబ్బంది బలమైన పరిపాలనా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పిఎంకే ఉడా చైర్మన్ డా. సురేష్ బాబు మాట్లాడుతూ అకడమిక్ ప్రమాణాల పరిరక్షణలో బోధనేతర సిబ్బంది సేవలు అనివార్యమని అన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. ఈ. రమేష్‌బాబు అతిథి గౌరవంగా పాల్గొని, ఈ తరహా వేదికలు విశ్వవిద్యాలయాల మధ్య సమన్వయం మరియు సమిష్టి బాధ్యతను బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. దొరస్వామి, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో బోధనేతర సిబ్బంది సమాన భాగస్వాములని పేర్కొంటూ వారి వృత్తి, సంక్షేమ అభివృద్ధికి సంస్థపరమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కిరణ్ కుమార్ పారదర్శక పరిపాలన, సేవా అంశాల సకాలంలో అమలు మరియు సమర్థవంతమైన మానవ వనరుల నిర్వహణ అవసరాన్ని వివరించారు. అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ శ్యామల గారు బోధనా, బోధనేతర విభాగాల మధ్య సమన్వయం ఉంటేనే బోధన, పరిశోధన మరియు విద్యార్థి సేవలలో నాణ్యత సాధ్యమవుతుందని అన్నారు. సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు తన ప్రసంగంలో బోధనేతర సిబ్బంది దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సేవా, సంక్షేమ సమస్యలను ప్రస్తావిస్తూ, విశ్వవిద్యాలయాల పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు సమిష్టి కృషి అవసరమని పిలుపునిచ్చారు. సంఘం కార్యదర్శి ఎస్. నరేష్ సెమినార్ లక్ష్యాలను వివరించి, కార్యక్రమానికి సహకరించిన విశ్వవిద్యాలయ పాలకులు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మల్లికార్జున్ సజ్జన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరై తన సమక్షంతో సమావేశానికి గౌరవం కల్పించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి సహ ఇతర పదాధికారులు ఈ చారిత్రక రాష్ట్రస్థాయి సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ద్రావిడియన్ విశ్వవిద్యాలయాన్ని అభినందించారు. ప్రారంభ సమావేశంలో జీతాలు ప్రతి నెలా 1వ తేదీన జమ చేయడం, బోధనేతర ఉద్యోగులకు గృహ స్థలాల కేటాయింపు, ఈహెచ్‌ఎస్ వైద్య రీయింబర్స్‌మెంట్ పునఃప్రారంభం, ఖాళీ పోస్టుల భర్తీ, పెండింగ్ పదోన్నతుల పూర్తి, ఇంటరిమ్ రిలీఫ్ (ఐఆర్) ప్రకటన, బ్లాక్ గ్రాంట్ పెంపు, నిబంధనల ప్రకారం టైమ్ స్కేల్ ఉద్యోగులను శాశ్వతీకరణ వంటి కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమాన్ని సంఘ నాయకత్వం సమర్థవంతంగా పర్యవేక్షించగా, సభ్యులందరి చురుకైన పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, ద్రావిడ సిబ్బంది, ద్రావిడ విశ్వవిద్యాల యం,పి ఆర్ ఓ, డాక్టర్ పిఎస్ గణేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం రెస్కోకు విద్యుత్ స్తంభాలు సరఫరా చేస్తున్న పరిశ్రమల పరిశీలన

**– నాణ్యతపై ప్రత్యేక దృష్టి – రెస్కో డైరెక్టర్లు**

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం రెస్కోకు విద్యుత్ స్తంభాలు సరఫరా చేస్తున్న పరిశ్రమలను శుక్రవారం రెస్కో డైరెక్టర్లు తులసీనాథ్, శివ, అమీర్, అరోగరన్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఉన్న ఉషోదయ పరిశ్రమను సందర్శించారు. ఉషోదయ పరిశ్రమ ద్వారా కుప్పం రెస్కోతో పాటు ఏపీ ఎస్ పి డి సి ఎల్‌కు విద్యుత్ స్తంభాలు సరఫరా జరుగుతున్నాయి.





ఈ పరిశ్రమలో విద్యుత్ పోల్స్ ఏ విధంగా తయారవుతున్నాయి. ఉపయోగిస్తున్న ముడి పదార్థాల నాణ్యత, తయారీ ప్రక్రియలో తీసుకుంటున్న జాగ్రత్తలు, ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయా అనే అంశాలపై రెస్కో డైరెక్టర్లు క్షుణ్ణంగా ఆరా తీశారు. విద్యుత్ స్తంభాల బలం, దీర్ఘకాలిక మన్నిక, భద్రతా ప్రమాణాలు అత్యంత కీలకమని డైరెక్టర్లు తెలిపారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలంటే నాణ్యమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరి అని పేర్కొన్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అదే విధంగా చిత్తూరులోని శ్రీ బాలాజీ ఫ్యాబ్రికేటర్ పరిశ్రమను కూడా డైరెక్టర్లు పరిశీలించారు. అక్కడ తయారవుతున్న ఉత్పత్తుల నాణ్యత, తయారీ విధానం, సరఫరా ప్రక్రియపై అధికారులతో చర్చించారు. ఈ పరిశీలన కార్యక్రమం ద్వారా రెస్కో పరిధిలో జరుగుతున్న విద్యుత్ అభివృద్ధి పనులకు మరింత నాణ్యతతో కూడిన సామగ్రి అందేలా చర్యలు తీసుకుంటామని డైరెక్టర్లు తెలిపారు.

# వెయ్యి శాతం..నెయ్యిలో "కల్తీ" నిజం

**–శ్రీవారి విషయంలో దిద్దుకోలేని తప్పు చేశారు**

**–ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు –శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** శ్రీవారి లడ్డులో వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందనేది వెయ్యి శాతం నిజమని,అదే నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ (ఎన్డిడిబి) రిపోర్టు తేల్చిందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019 నుండి 2024 వరకు ఐదేళ్ల వైసీపీ పాలనలో దిద్దుకోలేని తప్పు,మహా అపచారం చేసినా,దానికి ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా సిగ్గు లేకుండా వైసీపీలోని లీడర్ నుండి కేడర్ వరకు ఎదురు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. అంతటితో ఆగకుండా వైసిపికి చెందిన 500 వరకు ఉన్నటువంటి యూట్యూబ్ ఛానల్ లో,అలాగే సొంత మీడియాలో లడ్డూలో కల్తీ జరగలేదని సిట్ నివేదిక తమకు క్లీన్ చిట్ ఇచ్చిందని,ప్రజలను నమ్మించడానికి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని చీత్కరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్డిడిబి నెయ్యిని పరీక్షించి అందులో అనిమల్ ఫ్యాట్ కలిసిందని, కల్తీ జరిగిందని ఇచ్చిన రిపోర్టులు ఆధారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడారు.దానికి ఇప్పుడు వారు క్షమాపణ చెప్పాలని వైసిపి నాయకులు డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.నెయ్యిలో కల్తీ జరిగిందని తన తప్పు ఒప్పుకుని సురేంద్రనాథ్ అనే అధికారి క్షమాపణ చెప్పడమే కాకుండా తాను తీసుకున్న లంచం డబ్బులను స్వామివారి హుండీలో వేయడం జరిగిందన్నారు. ఇంతకన్నా సాక్ష్యం ఇంకేం కావాలన్నారు.అసలు వైసిపి అధినేతకు స్వామి వారిపై భక్తి కానీ, భయం,గౌరవం కానీ లేవన్నారు. ఎందుకంటే ఐదేళ్ల పాలనలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో ఏనాడూ కుటుంబ సభ్యులతో




వచ్చిన పాపాన పోలేదన్నారు.దర్శనానికి వెళ్లే సమయంలో డిక్లరేషన్ పై సంతకం పెట్టకపోవడం,ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వదించి తలపై అక్షింతలు వేసినా తల దులుపుకోవడం,ప్రసాదం ఇచ్చినా పక్కన పెట్టేయడం లాంటివి చేశాడని, కలియుగ అభినవ అన్నమయ్యగా చెప్పుకునే భూమన కరుణాకర్ రెడ్డి జగన్ కు ఇది సాంప్రదాయం కాదని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. జంతువుల కొవ్వు,పంది నూనె నెయ్యిలో కలవలేదు.వేరే రకంగా కల్తీ జరిగిందని సాక్షాత్తు అప్పటి టీటీడీ చైర్మన్,జగన్ సొంత బాబాయ్ వైవి. సుబ్బారెడ్డి నిజాన్ని ఒప్పుకున్నారన్నారు. ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రికి,టిటిడి పాలకమండలికి ఉందని చెప్పే భూమన కరుణాకర్ రెడ్డి..జగన్మోహన్ రెడ్డికి ఎందుకు చెప్పలేదని నిలదీశారు. స్వామివారి దర్శనం టికెట్లను వేలం పాట పాడి రేట్లను పెంచిన ఘనత అప్పటి వైసిపి పాలకమండలిదని దుయ్యబట్టారు.371 బోర్డు రెజల్యూషన్ ప్రకారం పకడ్బందీగా ఉన్నటువంటి నియమ నిబంధనలను ఎందుకు సడలించారో మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పాలన్నారు.వీరు తీరు ఎలా ఉందంటే ఫ్యాట్ లేదు కల్తీ జరిగింది..పాలు లేవు నెయ్యి ఉందన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. వారు చేసిన మహా పాపానికి ఇప్పటివరకు ఏ ఒక్కరు క్షమాపణ చెప్పకపోవడం,దీనికి తోడు ఎదురుదాడి చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు.ఏదేమైనా ప్రభుత్వం కమిటీ వేసింది.ఇందులో దోషులుగా తేలిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ఎన్ని గుడుల మెట్లు కడిగినా,ఎన్ని హోమాలు,యాగాలు చేసినా వీరు చేసిన పాపం ప్రక్షాళన కాదన్నారు.కొన్ని నెలలుగా వందల ప్రెస్ మీట్ లు పెట్టిన ఈ పెద్ద మనుషులు ఒక్కసారి కూడా భగవంతుడికి క్షమాపణ చెప్పకపోవడం వారి అరాచక మనస్తత్వానికి నిదర్శనం అన్నారు.ఈ కల్తీ నెయ్యి వ్యవహారం ప్రజల నుండి పక్కదారి పట్టించడానికి అంబటి రాంబాబు లాంటి దిగజారుడు మనుషుల ద్వారా సీఎం చంద్రబాబును,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను విద్వేషాలను రెచ్చగొట్టేలా నీచంగా మాట్లాడించి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని,చట్టపరంగా శిక్షిస్తామని మరోమారు పునరుద్ఘాటించారు. సమావేశంలో టిడిపి నేత,గంగమ్మ గుడి చైర్మన్ మైనారు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాసరావు



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులుగా పుత్తూరు శ్రీనివాస్ రావు ను నియమించినట్లు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పాల రఘు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పుత్తూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేయుటకు తనవంతుగా, నిస్వార్థంగా పని చేస్తానని తెలియజేశారు.

## పెనుమూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు

**పెనుమూరు, మేజర్ న్యూస్:** పెనుమూరు నూతన ఎస్సైగా డి శ్రీనివాసులు శుక్రవారం పదవి బాధ్యతలను చేపట్టారు. సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ



మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువు పట్ల ఏకాగ్రతతో చదివి మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలన్నారు. అలాగే కుల మత వర్గ విభేదాలు లేకుండా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చేందుకే న్యాయం చేకూర్చి అందుకే పోలీస్ సేవ ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీనివాసులకు పోలీసు సిబ్బంది ఏఎస్ఐ మధు, శివశంకర్, మురలీధర్ గౌడ్, వేద, డ్రైవర్ కృష్ణమూర్తి సిబ్బంది కలిసి ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల పరిశుభ్రతే ప్రభుత్వ ధ్యేయం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గ్రామాల పరిశుభ్రతే ప్రభుత్వ ద్వేయమనివెదురుకుప్పం మండల టిడిపి అధ్యక్షుడు మోహన్ మురళి అన్నారు. శుక్రవారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీలకు మంజూరైన 19 ట్రై సైకిల్ లనుఎంపీడీవో పురుషోత్తం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మాధవి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శంకరి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులు గురువుల ఆశీర్వాదం అందించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ వీడ్కోలు సమావేశానికి పూర్వ విద్యార్థులు అడ్వకేట్ మోహన్, జబ్బార్ వారు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ వీడ్కోలు సమావేశాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నో ఆశయాల పెట్టుకొని చదువుతున్న విద్యార్థులు కు పదో తరగతి పరీక్షలు మొదటి అడుగు వంటిదని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షలు బాగా రాసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ మెంబర్ ప్రశాంతి, రిటైర్డ్ ఉపాధ్యాయులు జనార్ధనం, సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏపీఎంఎఫ్ డైరీ ఆవిష్కరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** శాసన సభ్యులు అమర నాథ రెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) డైరీ ఆవిష్కరణ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎఫ్ నాయకులు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు బాలాజీ, సుబ్రహ్మణ్యం, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తువులు వితరణ



**కుప్పం,మేజర్ న్యూస్:** తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరగబోవు సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ 2026 లో పాల్గొనడానికి ఎంపికైన విద్యార్థులకు, అఫీషియల్స్ కు లైన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో బీసీఎన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ సహృదయంతో సుమారు 18 వేల రూపాయలు విలువ కలిగిన క్రీడా దుస్తువులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మహేష్ అంబ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం

**– సురుటుపల్లి ధర్మకర్తల మండల చైర్మన్ పద్మనాభ రాజు**



**బిఎన్ కండ్రిగ మేజర్‌న్యూస్:** ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న సురుటుపల్లి ఆలయంలో జనవరి 7వ తేదీ( రేపటి )నుంచి 11 రోజులు పాటు కొనసాగునున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభరాజు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్వామివారి దర్శనంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామన్నారు. పైగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులు సజావుగా వెళ్లడానికి ప్రత్యేక క్యూ లైన్లో ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగానే ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చిన దాతలకు,విఐపిలకు నిర్దిష్ట సమయాల మాత్రమే దర్శనానికి అనుమతి ఇస్తామన్నారు. సీఐ మురళి ఆధ్వర్యంలో ఎస్సై పర్యవేక్షణలో స్థానిక పోలీసులు,ఇతర సిబ్బంది కూడా భద్రతాపరంగా పర్యవేక్షణ ఉంటుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మహాశివరాత్రి రోజున చెన్నై,బెంగళూరు,ఊతుకోట ప్రాంతాల నుంచి వివిధ బృందాలు భరతనాట్యం ప్రదర్శన చేస్తారు. దీంతోపాటు శివరాత్రి జాగారాన్ని పురస్కరించుకొని చెన్నైకి చెందిన జంబో బృందం ద్వారా పాట కచ్చేరి ఉంటుందన్నారు.

## శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాథమిక చికిత్సలపై ప్రత్యేక శిక్షణ

**– సీపీఆర్ పై ప్రత్యక్ష కృత్యాలతో అవగాహన**

**బిఎన్ కండ్రిగ మేజర్ న్యూస్:** శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఎయిమ్స్ వైద్య సిబ్బంది సహకారంతో ప్రాథమిక చికిత్సలపై (బేసిక్ లైఫ్ సపోర్ట్ – దీూా) రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శ్రీసిటీ పరిధిలోని హైస్కూళ్లలో నిర్వహించారు. ఇందులో ప్రాణరక్షణకు సంబంధించిన కీలక అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఇరుగుళం జడ్పి హైస్కూల్, చిన్మయా విద్యాలయ లో ఈ కార్యక్రమం నిర్వహించగా, శనివారం అకార్డ్ స్కూల్, శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లలో జరుగనుంది. మంగళగిరి ఎయిమ్స్ కు చెందిన సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ఎస్.ధనీష్ కృష్ణన్ నేతృత్వంలో వైద్య నిపుణులు శిక్షణలో పాల్గొన్నారు.



## కూసురు గ్రామంలో నూతన గోకులం షెడ్ నిర్మాణానికి భూమి పూజ

**– పశుపోషకులకు మేలు చేసే దిశగా మరో అడుగు**
**– మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి**

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ, కూసురు గ్రామంలో పశుపోషకుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని నూతన గోకులం షెడ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చెక్కునత్తం మణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గోకులం షెడ్ నిర్మాణంతో గ్రామంలోని పశు పోషకులకు ఆశ్రయం, పరిశుభ్ర వాతావరణం లభించి పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సీఎం నారా చంద్ర బాబు నాయుడు తీసుకువచ్చిన గోకులం షెడ్డు పథకం పాడి రైతుల అభివృద్ధికి ఎంతగానో అండగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి పాడి రైతులు, అన్నదాతల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు కనకరాజు, స్థానిక పార్టీ మండల అధ్యక్షులు బీరప్ప, స్థానిక నాయకులు మునిరత్నం, బాలు, వెంకటాచలం, వినోద్, గిరి, గణేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## 108లోనే కాన్పు... ఆసుపత్రుల నిర్లక్ష్యానికి నిదర్శనం

– తల్లీ–బిడ్డ క్షేమం... కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాని ప్రసవం



**యర్రావారి పాలెం (చిన్నగొట్టిగల్లు), మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రుల నిర్లక్ష్యానికి గాను 108 అంబులెన్స్ లోనే ఓ గర్భిణీకి కాన్పు జరిగిన సంఘటన చోటు చేసుకుంది. చిన్నగొట్టి గల్లు మండలం భాకరపేట సమీపంలో చోటుచేసుకున్న ఈ ఘటనలో తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండటంతో ఊపిరి పీల్చుకున్నా... ఆసుపత్రుల్లో కాన్పు జరగకపోవడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. యర్రావారి పాలెం మండలం నాగినివారి పల్లి ఎస్టీ కాలనీకి చెందిన ఎం. నిరంజన కుమారి (28) కాన్పు నొప్పులతో చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అక్కడ పరీక్షించిన వైద్యులు కాన్పు క్లిష్టంగా ఉంటుందని పేర్కొంటూ పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. దీంతో 108 వాహనంలో అన్నమయ్య జిల్లా పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అక్కడ కూడా పరీక్షలు నిర్వహించి తిరుపతి ప్రసూతి ఆసుపత్రికి రెఫర్ చేసి చేతులు దులుపుకున్నారు. పీలేరు నుంచి తిరుపతికి రొంపిచెర్ల కు చెందిన 108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యలో చిన్నగొట్టిగల్లు–భాకరపేట సమీపంలోనే గర్భిణీకి అకస్మాత్తుగా ప్రసవం జరిగింది. ఈ సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, అత్యంత చాకచక్యంతో అంబులెన్స్‌లోనే కాన్పు నిర్వహించారు. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. గర్భిణీకి ఇది ఆరవ కాన్పు అని సిబ్బంది తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పీఎం విశ్వకర్మ పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి సాధించాలి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** పీఎం విశ్వకర్మ పట్టడం ద్వారా నైపుణ్యాభి వృద్ధి ఉపాధి సృష్టి జరగాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు (మురళీ మోహన్) అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా చిన్న సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్ ని శుక్రవారం చినబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చినబాబు తిరుపతి జెడి కార్యాలయంలో సిబ్బంది కొరత, ఎంఎస్ఎంఈ కు సంబంధించిన వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారులకు అందించవలసిన మద్దతు విషయాన్ని చినబాబు జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. అంతేకాక నారావారిపల్లె లో ప్రింటింగ్ క్లస్టర్, నారాయణవనంలో పవర్లూమ్ క్లస్టర్లు ఏదశలో ఉన్నాయో వివరాలు తెలుసుకొని, ఆయా క్లస్టర్ల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని జెడి ని కోరారు. అదేవిధంగా భవిష్యత్‌లో ప్రభుత్వ శాఖలు, సంబంధిత సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయ డానికి తీసుకోవాల్సిన చర్ల పైన విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పీఎం విశ్వకర్మ పథకం గ్రామీణ, పట్టణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకంగా దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఐటిఐ, పాలిటెక్నిక్,డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలలో పీఎం విశ్వకర్మ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ సమావేశంలో చిన్న, సూక్ష్మ , మధ్యతరగతి పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్లు రామూర్తి, మురళి,తెలుగుదేశం పార్టీ నాయకులు గుండయ్య, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గుడిపల్లి పృధ్వీరెడ్డికి సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తనయుడు పృథ్వీ హీరో అధినేత, గుడిపల్లి పృథ్వీ రెడ్డి బిజెపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం పృథ్వీ రెడ్డిని వారి నివాసంలో బీజేవైఎం నాయకులు, ఆయన అభిమానులు, పలువురు యువత ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని శ్రీవారిని వేడుకున్నారు. సుబ్బు యాదవ్, దీపక్ యాదవ్, ఈశ్వర్ యాదవ్, హరి యాదవ్, చైతన్య యాదవ్ సన్మానించిన వారిలో ఉన్నారు.

## వర్చువల్ సైట్ విజిట్ భూమి యాప్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వర్చువల్ సైట్ విజిట్ భూమి యాప్ ను శుక్రవారం టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, బిజెపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిపల్లి పృథ్వీ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా పునుగులుదారుల ప్లాట్ ను ప్రత్యక్షంగా సందర్శించకుండానే పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. వర్చువల్ సైట్ విజిట్ ఫీచర్ లో అమ్మకు ముదారులు తమ ప్రాపర్టీని ఎక్కువమంది కస్టమర్లకు సులభంగా చేరవేసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నేటి ఆధునిక సాంకేతిక యుగంలో రియల్ ఎస్టేట్ రంగంలో సమయం ఖర్చు ఆదా చేసుకునేందుకు ఈ యాప్ పారదర్శకంగా ఉపయోగపడుతుందని భూమి యాప్ నిర్వహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాప్ నిర్వాహకులు, మేనేజింగ్ డైరెక్టర్ వివేక్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఉదయభాస్కర్ రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వసంతి పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-ఎంపీడీవో

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలం తిప్పినాయుడు పల్లి గ్రామ సమీపంలో జంట ఏనుగులు సంచరిస్తున్న నేపథ్యంలో చుట్టుపక్క గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని తిప్పినాయుడు పల్లి లో ఏనుగులు సంచరిస్తున్న విషయంపై పోలీసులు మరియు అటవీ శాఖ సిబ్బందితో కలిసి ఎంపీడీవో ఆ గ్రామాన్ని సందర్శించారు. ఏనుగుల సంచారం పై ప్రజలకు ముందస్తు జాగ్రత్తలను కల్పించారు. ప్రజలు రాత్రులందు సంచరించరాదని, పొలాల గట్ల పైన ఒంటరిగా తిరగరాదని వారు సూచించారు. ఏనుగులు సంచరిస్తున్న విషయాలను గురించి ప్రజలు అధికారులకు సమాచారం అందించాలన్నారు.



## స్పెల్-2 ప్రాక్టికల్స్ కు 143మంది గైర్హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు స్పెల్-2లో భాగంగా తొలిరోజు శుక్రవారం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 143 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షకు 3785 మందికి గాను 3697 మంది విద్యార్థులు హాజరవగా మధ్యాహ్నం జరిగిన ప్రయోగ పరీక్షకు 3080మందికి గాను 3025మంది హాజరయ్యారని తెలియజేశారు. ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఈనెల 10వ తేదీవరకు జరగనున్నాయి.

## కూటమి పాలనలో ఖూనీ అవుతున్న వ్యవస్థలు

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నిప్పులు**

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని, పారదర్శకత అనేది ఎక్కడా కనిపించడం లేదని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం, అక్రమంగా కేసులు పెట్టడం చేస్తూ వస్తున్నారని వీరి అరాచకాలను ఎదుర్కొనేందుకు వైసిపి శ్రేణులంతా ఐక్యమత్యంగా ఉండాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య భరోసా ఇచ్చారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల నుండి తనను కలిసేందుకు విచ్చేసిన పలువురు నాయకులు, కార్యకర్తలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి అండగా ఉండడం కోసం త్వరలో గ్రామస్థాయి నుండి తన పర్యటన ప్రారంభిస్తానన్నారు. పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు, కార్యకర్తలు ద్వారా తెలుసుకొని జిల్లా అధికారులను కలవనున్నట్లు తెలిపారు.



# పుస్తక పఠనంతోనే జ్ఞానాభివృద్ధి

**– పర్యావరణ రక్షించే బాధ్యత తల్లిదండ్రులదే**
**: ఆప్సి వైస్ చైర్మన్ ఎస్ విజయభాస్కరరావు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పుస్తకం పతనం ద్వారానే జ్ఞానాభివృద్ధి జరుగుతుందని, ప్రతిరోజు విద్యార్థులు పుస్తక పతనంతో మేధస్సు శక్తి పెరుగుతుందని ఏపీ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ విజయభాస్కరరావు అన్నారు. నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ క్రీడా మైదానంలో భారతీయ విద్యా భవన్ తిరుపతి కేంద్రం నిరసిస్తున్న పుస్తక ప్రదర్శనలో భాగంగా శుక్రవారం పర్యావరణ పరిరక్షణ వేదికగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ విజయభాస్కరరావు హాజరై పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు పర్యావరణాన్ని రక్షించే బాధ్యతను తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ అల్లాడి మోహన్ మాట్లాడుతూ పర్యావరణంలో మార్పులు వస్తుంటాయని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పుస్తక ప్రదర్శన కన్వీనర్ డాక్టర్ నడుంపల్లి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, పర్యావరణ రక్షణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ కమిటీ సభ్యులు, ప్రముఖులు, సాహిత్యాభిలాషులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్వీయూ వీసీకి గౌరవ ఫెలోషిప్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** విజయవాడ వేదికగా జరిగిన రక్షణ విజ్ఞాన సదుస్సులో ఎస్వీయూ వీసీ టాటా నర్సింగరావుకు అరుదైన గౌరవం లభించింది. అకాడమి ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్(ఏఎస్ఈసీ) ఎన్ఆర్ఎ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ సదస్సులో ఆయనకు ఏఎస్టసీ గౌరవ ఫెలోషిప్ ను ప్రకటించింది. విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలు, శాస్త్రీయ దృక్పథం ప్రోత్సాహంలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రకటించారు.



## సంస్కృత క్విజ్ పోటీలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ సంస్కృత వర్సిటీలో మూడు రోజులుగా జరుగుతున్న నేషనల్ సాంస్క్రిట్ స్టూడెంట్స్ ఫెస్ట్-2028కు విశేష స్పందన లభించింది. వర్సిటీలో మూడవ రోజు శుక్రవారం జరిగిన శాస్త్రార్థ, క్విజ్ పోటీలలో పలు సంస్కృత వర్సిటీలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ధర్మశాస్త్ర, మీమాంస, న్యాయశాస్త్ర, పురాణఇతియాస, సాంఖ్య యోగాశాస్త్ర వంటి ఏడు శాస్త్రాలలో వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్స్ గా సాహిత్య విభాగ సహాచార్యులు డాక్టర్ భరత్ భూషణ్ రత్, డాక్టర్ ప్రదీప్ కుమార్ భాగ్, అడిషనల్ కోఆర్డినేటర్గా వ్యాకరణ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఉదయన హెగ్డే వ్యవహరించారు.

## టిట్కో ఇండ్లలో ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమం

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని గూడూరుపల్లి జగనన్న కాలనీ టిట్కో ఇండ్ల లోని ప్రజలకు శుక్రవారం రాత్రి అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై ఎస్ఐలు రమణ, అన్సర్ భాష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఉమెన్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ సల్మా, డివిజన్ ప్రెసిడెంట్ హన్సర్, యూత్ వింగ్ ప్రెసిడెంట్ జాఫర్ ప్రజలు పాల్గొన్నారు.



## గోల్ షూట్ బాల్ క్రీడను విస్తరించాలి : రాజేంద్ర ప్రసాద్

**– జాతీయస్థాయిలో రాణించడం హర్షనీయం : ఎన్.విశ్వచందన్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ క్రీడలలో గోల్డ్ షూట్ బాల్ క్రీడను దేశవ్యాప్తంగా విస్తరించడమే తమ ప్రధాన లక్ష్యమని ఇండియన్ సెక్రటరీ నోట్ల రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. 3వ సబ్ జూనియర్ బాలురు, బాలికల జాతీయ గోల్ షూట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు ముగిశాయి. ఈ క్రీడా పోటీలకు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఒడిశా, అసోం, ఢిల్లీ, పుదుచ్చేరి, జార్ఖండ్, జమ్మూడకాశ్మీర్ రాష్ట్రాలు అకాడమీల నుంచి 500 మంది బాలురు, బాలికల క్రీడాకారులు పాల్గొని ఛాంపియన్షిప్ పోటీలలో తమ ప్రతిభను చాటుకున్నారు. జీవకోనలోని విశ్వం స్కూల్ వేదికగా ముగింపు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ విశ్వచందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను మెడల్స్ ప్రశంస పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం విద్యార్థులకు గొప్ప ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందన్నారు. గోల్ షూట్ బాల్ వంటి నూతన క్రీడలు దేశ భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దుతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గోల్ షూట్ బాల్ ఇండియన్ ట్రెజరర్ రామ్ ప్రవేశ్ కుమార్ వీరూ, సౌత్ ఇండియా ఇన్ఛార్జ్ ఆర్.కరుణాకరన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.దేవి ప్రియా, జాయింట్ సెక్రటరీ కె.ప్రసన్న కుమార్, కోశాధికారి ఎన్.సన్యాసి రావు పాల్గొని విజేతులను అభినందించారు.



## ప్రజా దర్బార్లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే 'విజయశ్రీ

**సూళ్లూరుపేట, మేజర్న్యూస్:** సూళ్లూరుపేట మున్సిపాలిటీ లోని ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో 5 కోట్ల 91 లక్షలతో నిధులతో త్రాగునీరు, సిసి రోడ్లు, సిసి డ్రైన్స్, మొదలగు అన్ని పనులకు శ్రీకారం చుట్టి పనులు మొదలు పెట్టామన్నారు, అదే విధంగా మున్సిపాలిటీ పరిధి లోని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు అర్జీ రూపంలో తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎప్పుడు కట్టుబడి ఉంటానని, సూళ్లూరు పేట నియోజకవర్గం అభివృద్దే నా ధ్యేయం అని తెలియజేశారు. సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రధాన మైన సమస్య స్మశాన వాటికను గూర్చి బాపూజాకాలని గిరిజనలకు లేదని వల్లూరు శ్యామ్ , సూళ్లూరు ప్రాంతానికి చెందిన ఈ దూరు వెంకటస్వామి , ఎమ్మెల్యేకి అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట పురపా లక సంఘం కమీషనర్ కె. చిన్నయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయు కులు తిరుమూరు సుదాకర్ రెడ్డి, 8వార్డు ఏకైక తెలుగుదేశం పార్టీ తర పున గెలిచిన ఎకైక కౌన్సిలర్ ఈ దూరు చెంగమ్మ, చిట్టీటి పేరు మాళ్, అలవల శ్రీనివాసులు, సుదాకర్ రెడ్డి, 8వార్డు కౌన్సిలర్ ఈ దూరు చెంగమ్మ, తిరుమూరు సుధాకర్ రెడ్డి, చిట్టేట్టి పెరుమాళ్, ఈ వి ' సురేష్, సచివాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



# రేపటి నుంచి శ్రీ కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

**నేడు అంకురార్పణం... రేపు ధ్వజారోహణం**

**మిరుమెట్లు గొలుపుతున్న విద్యుత్ దీపాలంకరణ**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆలయంలో టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయఆవరణలో చలువపందిళ్లు ఏర్పాటుచేసి అందంగా రంగవల్లులు తీర్చిదిద్దుతున్నారు. భక్తులను ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక క్యూలైన్లు, భక్తులకు సౌకర్య వంతంగా శ్రీవారి పుస్తక కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆలయం మొత్తం శ్రీవారి విద్యుత్ కటౌట్లు, మంగళ తోరాణాలు, శ్రీకళ్యాణ వెంకన్న బ్రహోత్సవాల ఆర్చులు ఏర్పాటు చేశారు. మిరుమిట్లు గొలుపుతున్న విద్యుత్ దీపాలంకరణ పలువురిని ఆకర్షిస్తుంది. కళ్యాణవెంకన్న బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు అధికారులు సిద్ధం చేశారు.

**నేడు ఆంకురార్పణం.... రేపు ధ్వజరోహాణం...** శ్రీవారి వార్షిక బ్రహోత్సావాలలో భాగంగా శ్రీనివాస మంగాపురం ఆలయంలో బ్రహోత్సవాలకు నాందీగా శనివారం సాయంత్రం 6 నుండి రాత్రి 8గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణం జరుగనుంది. అలాగే ఆదివారం ధ్వజారోహణంతో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఉదయం 7 నుండి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది. ఉదయం 8:15 నుండి 8:35గంటల మధ్య ధ్వజారోహణ ఘట్టాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఊంజల్‌సేవ, రాత్రి 8 నుండి 9 గంటల వరకు పెద్దశేష వాహనసేవ జరుగనున్నాయి.





**ప్రతిరోజు రెండు వాహానాలు...** కళ్యాణవెంకన్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి నుంచి 16 వతేది వరకు ఉదయం 8 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 8గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాలు కారణంగా ఆలయంలో ఆర్జితసేవలు నిత్యకళ్యాణం, ఆర్జిత బ్రహోత్సవం, తిరుప్పవడ సేవ, అన్ని రకాల ఆర్జిత సేవలజ టిటిడి రద్దు చేసింది.

**భక్తులకు అన్నప్రసాదాలు, శ్రీవారి లడ్డు పంపిణి**

బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు టిటిడి పెద్ద ఎత్తున ఏర్పాట్లును చేపట్టింది. వాహనసేవల సమయంలో భక్తులకు అన్నప్రసాదాలు, మజ్జిగ, పాలు, తాగునీరు అందించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి రోజుకు 3వేల చొప్పున లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతారు. భక్తులకు వైద్యసేవలు అందించేందుకు వైద్యశిబిరం ఏర్పాటుచేశారు.

**ప్రదర్శనశాలలు సిద్ధం...** భక్తులు వీక్షించేందుకు వీలుగా పలు స్వామివారు ఊరేగే వాహానాలతో ప్రదర్శనశాలను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా భక్తుల కొరకు టిటిడి పుస్తక విక్రయశాల, మీడియా సెంటర్ ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయి.

**పరిసర గ్రామాల్లో ధర్మప్రచార రథం...** బ్రహ్మోత్సవాలపై విస్తృతంగా ప్రచారం చేసేందుకు పరిసర గ్రామాల్లో ధర్మప్రచార రథం పర్యటిస్తోంది. ఇందులో కరపత్రాలను పంపిణీ చేసి భక్తులను ఆహ్వానిస్తున్నారు. మూడు రోజుల పాటు ఈ ప్రచారరథం బ్రహ్మోత్సవాలపై ప్రచారం చేస్తున్నారు.

**ఆకట్టుకునేలా అలంకరణలు...** బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఆలయం, పరిసర ప్రాంతాల్లో భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో 9రోజుల పాటు అలంకరణకు సంబంధించి దాదాపు 5టన్నుల పుష్పాలను వినియోగించనున్నారు. ఇందులో సంప్రదాయ పుష్పాలతో పాటు విదేశీజాతుల పుష్పాలు కూడా ఉన్నాయి. వాహనసేవల్లో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించనున్నారు. దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు.



# ఆలీవ్ రిడ్లి తాబేల సంరక్షణ కేంద్రాలను పరిశీలన

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండూరుపాలెం సముద్రం వద్ద ఆలివ్ రిడ్లి సంరక్షణ కేంద్రాలను రాష్ట్ర అడిషనల్ పిసిఎఫ్ శాంతి ప్రియ పాండే పరిశీలించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొండూరు పాలెం సముద్రం తీరం వద్ద మడ అడవులను, ఆలీవ్ రిడ్లి సంరక్షణ కేంద్రాలను ఆమె పరిశీలించింది. ఆమె మాట్లాడుతూ వన్ని ప్రాణి భూభాగంకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా మడ అడవుల పెంపకంపై పలు సూచనలు సలహాలు అందజేశారు, ఆలివి రిడ్లీ సంరక్షణ కేంద్రం ద్వారా పెంపకం ఎదుగుదలను మరింత పెంపొందించుకోవాలని ప్రత్యేక సలహాలు అందజేశారు, తాటి చెట్ల పెంపకమును వివరాలు అడిగి తెలుసుకున్నారు, పులికాట్ సరస్సు లేక్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని సంబంధిచిన అధికారులకు ఆమె సూచించారు. సముద్రపు ముఖద్వారాలను ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తిరుపతి కన్జర్వేటర్ సెల్వం, డీఎఫ్ఓ హారిక, ఫారెస్ట్ రేంజర్ డివి.రమణయ్య, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది ఉన్నారు.



# గణనాథుని హుండీ ఆదాయం రూ.1.82కోట్లు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలోశుక్రవారం ఉదయం లెక్కించగా కోటి 82లక్షలు 25 వేల 471 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. అందులో బంగారు 11గ్రాములు, వెండి, 910గ్రాములు, గోసంరక్షణ హుండీ ద్వారా 17,200, రూపాయలు, ప్రచార రథం ద్వారా 2,105 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 1,57 వేల 895 రూపాయలు, యుఎస్ఏ 481డాలర్లు, యుఏఇ 1070 దీరామ్స్, ఇంగ్లాండ్ 15 పౌండ్స్, ఆస్ట్రేలియా 20 డాలర్స్, మలిషియా 1 రింగిట్స్, సింగపూర్ 12, డాలర్స్, కెనడా 10, రియల్స్ ఈయురో 20 ఇయూరో వంటి ఆదాయం 25 రోజులకు వచ్చినట్లు ఈవో కె.పెంచలకిషోర్ వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో డిఇఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఎఈఓలు రవీంద్ర బాబు, ప్రసాద్, ధనపాల్,ధనజయ, హరిమాధవ రెడ్డి, సిఎఫ్ఓ నాగేశ్వర్ రావు, పర్య వేక్షకులు కోదండపాణి, శ్రీధర్‌బాబు, సేవకులు, హోం గార్డులు, ఆలయ సిబ్బందితో పాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నారని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ పేర్కొన్నారు.



# భక్తుల సేవే మహద్భాగ్యం

(మొదటిపేజీ తరువాయి)

అందించగా, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ బోర్డు, భక్తుల సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో భక్తులకు చక్కని సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అటు తరువాత ఆయన తిరుమలలోని అన్నమయ్య భవన్ లో, తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షలు నిర్వహించారు.





# శ్రీకాళహస్తీశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10 వతేదీ నుండి ఫిబ్రవరి 23 వరకు జరుగుతాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనంనారాయణరెడ్డి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనంకు ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు మంత్రి ఆనంకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసి వేద పండితులు ఆశీర్వచనం అందించారు. అనంతరం మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి ఆనం ఆదేశించారు. భక్తులు క్యూలైన్ నిర్వహణ, దర్శన వేగవంతం, ప్రసాద పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అదేశం చేశారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాలు పార్కింగ్, భక్తుల భద్రత కోసం పోలీసు శాఖతో సమన్వయం చేయాలని స్పష్టం అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ చర్యలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలను సూచించిన మంత్రి ఆనం మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక దర్శనం సౌకర్యాలు కల్పించాలని మంత్రి ఆదేశాలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ కొట్టె సాయి, కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి, తదితర ఉన్నతాధికారులు, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిసత్ కార్యాలయంలో ఎంఎల్‌పి డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో మండలపరిధిలోని పలు గ్రామాల ప్రజలుపాల్గొని తమ సమస్యల ను విన్నవించాఉకున్నారు. అదే విధికపై ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబం



దిత శాఖ అధికారులకు ఇచ్చి వాటిపై తీసుకున్న చర్యలను వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని దీనిపై తనకు వివరాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రాజ ముద్రతో కూడిన పట్టాదర్ పాస్‌పుస్తకాలను నియోజకవర్గ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కొండాగుంట, కొమ్మనేటూరు గ్రామాల రైతులకు పంపిణీ చేశారు. అదే విధంగా గూడూరు, చిట్టమూరు మండలాలకు ప్లాస్టిక్ సేకరణ కోసం "స్వచ్ఛ రథం" వాహనాలను ప్రారంభిచారు. ఈ కార్యక్రమాల్లో అన్ని శాఖల అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో మంత్రి ఆనం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్



దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు ఘనస్వాగతం పలి కారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల దర్శనం చేయిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవా దాయ శాఖ దేవాదాయ శాఖ సెక్రెటరీ జవహర్ లాల్, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, శ్రీమతి కొమ్మనబోయిన రజిని, హేమావతి, లక్ష్మమ్మ, కళ్ళే సావిత్రి, కృష్ణారెడ్డి, ఆలయ విద్యా సాగర్‌రెడ్డి, ప్రోటోకాల్ మోహన్, ఆలయపర్యవేక్షకులు నాగభూషణం, రవి పాల్గొన్నారు.

## ఘనంగా అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని కూరపర్తివారి పల్లె పంచాయతీకి చెందిన చంద్రగిరి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వంకిరెడ్డి అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీకుటుంబ సభ్యులకు ఋణపడి



ఉంటానని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో పార్టీ కోసం, ప్రజా సేవ చేయడానికి నిరంతరం ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యం

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** ప్రకృతివ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎంపీడీఓ



మధుసూదన్ రెడ్డి తెలి పారు. శుక్రవారం రొంపి చెర్ల ఎంపీడీవో కార్యాల యంలో ఏపీసీఎన్ఎఫ్, హార్టికల్చర్, ఐటీసీ, ఎన్ఆర్డీఎస్ ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా వ్యవసాయ పంటలను సాగు చేస్తే తక్కువ ఖర్చుతోపాటు అధిక దిగుబడును సాధించవచ్చు అని అన్నారు. అలాగే ఎన్ఆర్డీఎస్ డైరెక్టర్ వెంకటరమణ స్వామి మాట్లాడుతూ రైతులు గత సంవత్సరంలో మామిడి వలన నష్టపోయారని అన్నారు. దీనికి గాను ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చు చేసి ఎక్కువ లాభం పొందవచ్చన్నారు. ప్రకృతి కూడా మంచిగా ఉంటుందని తెలిపారు. భూమి కూడా ఎటువంటి రసాయనాలు కలవకుండా పోషకాలతో సారవంతంగా ఉంటుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి బంగారాన్ని పండించవచ్చని, దీనిని రైతులు అలవాటు చేసుకోవాలని కోరారు. రసాయనాలతో కూడిన పంటను తినడం వలన ఆరోగ్యానికి కూడా ఇబ్బంది కలుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు గిరాకీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మామిడి పంటలసాగు కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలం బించి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల హార్టికల్చర్ ఏవో రాజేశ్వరి, ఎన్ఆర్డీఎస్ ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్, ఎఫ్ పీ ఓ శ్రీధర్ నాయుడు, వాటర్ షెడ్ చైర్మన్ చంద్రయ్య నాయుడు, కోఆర్డినేటర్ మురుగేషన్, ఏపీ సీఏం ఎఫ్ ఫైజున్నిసా, ఎంటి రమేష్, ఎఫ్ఎమ్ టీ లు ముని చంద్ర, కోమల, రెడ్డమ్మ, సుధారాణి, జయప్ప నాయుడు పాల్గొన్నారు.

# మోహన్ బాబు, విష్ణులను వెంటనే అరెస్టు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎంబీయూలో జరుగుతున్న అక్రమ ఫీజుల దోపిడీ అరికట్టాలని, మోహన్ బాబు, మంచు విష్ణును తక్షణమే అరెస్టు చేయాలని విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఎస్వీయూ ప్రకాశం భవనం ఎదుట బుధవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులు అక్బర్, వినోదులను ఎంబీయూకు చెందిన బౌన్సర్లు 40మంది దాడి చేసి కిడ్నాప్ చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును, మంచు విష్ణును అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించా లని డిమాండ్ చేశారు. అదేవిధంగా మోహన్‌బాబు చంద్రగిరి పోలీస్ స్టేషన్లో విద్యార్థి సంఘ నాయకులపై అబద్ధపు ప్రచారం చేసి బనాయించిన కేసును ఎత్తివేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎంబీయూలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల పేరుతో రూ.26కోట్లు అధికంగా వసూలు చేశారని, వాటిని విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ యాజమాన్యం డబ్బులు వెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నా



రని మండిపడ్డారు ఎస్ఎఫ్ఐ వర్సిటీల కోర్డినేటర్ అశోక్ కుమార్, ఏఐఎస్ఎఫ్ వర్సిటీ ఇంచార్జ్ చిన్న ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండిచలపతి, పీడీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్, ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్, ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవిత్ర జై భారత్ వ్యవస్థాపకులు భార్గవ్, ఎన్ఎల్ఎస్ఏ యోగేష్, పెద్ద సంఖ్యలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ జాతర

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో శుక్రవారం గంగమ్మ జాతర



ఘనంగా జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ మరియు జాతర నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం తెలియజేసి తీర్థ ప్రసాదాలను అందించడంతో పాటు సన్మానించారు. అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు మనందరికీ ఉండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, పిఏసిఎస్ చైర్మన్ వెంకట మునిరెడ్డి, నాయకులు ఆర్.వి. బాలాజీ, నాగరాజు రెడ్డి,గణేష్, జగదీష్ నాయుడు, సెల్వరాజ్, నరేష్ రెడ్డి, స్వతంత్ర బాబు, సుబ్రహ్మణ్యం పిళ్ళయ్, గిరి, మంజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యరటపల్లకి ఘనంగా నివాళులర్పించిన ప్రజలు

### తీరప్రాంతానికి తీరని లోటుః నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** సీనియర్ నాయకులు గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు యరటపల్లి జానకిరామిరెడ్డికి పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలు నివాళులర్పిం చారు. గురువారం వేకువజామున హైదరా బాద్‌లో హఠాన్మరణం చెందిన జానకి రామిరెడ్డి భౌతికఖాయాన్ని అదే రోజు (గురువారం) రాత్రి స్వగ్రామమైన వరగలికి తీసుకువచ్చారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, నాయకులు మధ్య పార్థివ దేహాన్ని వాహనాలు ర్యాలీతో తీసుకువచ్చారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు అశ్రునయనాల మధ్య పెద్దాయనకు ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం ఉదయం సర్వేపల్లి ఎంఎల్‌ఏ సోమిరెడ్డి చాంద్రమోహన్ రెడ్డి సీనియర్ నాయకులు జానకిరామిరెడ్డి



మరణం తీరని లోటన్నారు. అదే విధంగా పార్థివ దేహానికి ని వైసిపి మాజీమంత్రి, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్‌లు వరగలి గ్రామంలోని వారి నివాసం వద్ద ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ పార్టీ కోసం, ప్రజల కోసం జీవితాంతం అంకితభావంతో పని చేసిన నాయకుడని కోల్పోవడం తీవ్ర విషాదా న్ని మిగిల్చిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం నుంచే నాయకులు చుట్టు పక్కల గ్రామాల పెద్దాయన భౌతికఖాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

### గొప్ప సిద్ధాంతాలతో భారతదేశ గౌరవాన్ని కాపాడుతున్న బిజెపి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ నాయకత్వంలో గురువారం విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా ఆధ్వర్యంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం. ఈ కార్యక్రమంలో గూడూరు సంబంధించిన డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ బి.జె.పి. ఆంధ్ర రాష్ట్ర మైనార్టీ మోర్చా ట్రెజరర్ గా పార్టీ బాధ్యతలు చేపట్టగా బి.జె.పి. మైనార్టీ నాయకులు పూల బొకే అందజేసి ఘనంగా శలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ భారత దేశ ప్రతి పౌరుడు దేశ సంస్కృతిని కాపాడే తత్వంతో మెలిగుండాలి. భారతదేశ దేశపు నేటి యువతే రేపటి భారత దేశపు గౌరవం గొప్ప సిద్ధాంతాలతో దేశ సంస్కృతిని దేశ గౌరవాన్ని కాపాడుతున్న ఏకైక పార్టీ భారత జనతా పార్టీ భారత్ అంటే భారతదేశం, జనతా అంటే ప్రతి పౌరుడు భారతదేశపు గౌరవం, ఇక పార్టీ అంటే భారతదేశ గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరు భరతమాత భారత దేశ గర్వించదగ్గ బిడ్డలు అని అర్థం. అటువంటి గొప్ప సిద్ధాంతాలతో కూడిన భారత జనతా పార్టీలో ఇంతటి గౌరవాన్ని నాకు అందజేసినందుకు ఆంధ్ర రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషాకి ధన్యవాదాలు అలాగే ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అని ఆయన కొనియాడారు. అనుకుమ్ విజయం, మయ్యానం జకియా హోసం, స్టేట్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ , మరియు బీజర్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని సాయిరామ్ చారిటీస్ వృద్ధాశ్రమంలో రోటరీ వెస్ట్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. శుక్రవారం రొటేరియన్ ఇనుకుర్తి శ్రీధర్ కుమార్తె జన్మదినం సందర్భంగా వృద్దులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదానం గొప్పదని రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ శ్రీకంటి రాంమోహన్ రావు, ట్రైనీ వాసు గౌడ్, బండి ధనుంజయ రెడ్డి, హేమ, చోళవరం గిరిబాబు, బాలరామి రెడ్డి, శ్రీనివాసరావు, దిలీప్ రాజు, వై కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్‌కు ఎంపికైన వారికి క్రీడా దుస్తుల పంపిణీ

**కుప్పం, మేజర్ న్యూస్:** తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరగబోయే సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్-2026లో పాల్గొనడానికి ఎంపికైన విద్యార్థులు, అఫీషియల్స్ కు లయన్స్‌క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో క్రీడాదుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీఎన్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ సహృదయంతో సుమారు రూ.18,000 విలువైన క్రీడా దుస్తులు అందజేయడం జరిగింది. క్రీడాకారుల ప్రోత్సాహమే లక్ష్యంగా ఈ సహాయాన్ని అందించామని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో విద్యార్థులు రాణించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, బీసీఎన్ విద్యాసంస్థల ప్రతినిధులు, కోచ్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. క్రీడా దుస్తులు అందుకున్న విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.





## విద్యాంజలి 2.0 పోర్టల్‌లో తమ పాఠశాలను నమోదు చేసుకోవాలి

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు కె.భాస్కర్‌బాబు, లలిత కుమారి ఆధ్వర్యంలో మండలస్థాయి విద్యాంజలి 2.0 శిక్షణ కార్యక్రమం" నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించారు. ఎంఈఓ భాస్కర్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్క ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా విద్యాంజలి 2.0 పోర్టల్ నందు తమ పాఠశాలను నమోదు చేసుకోవాలని కోరారు. ,పాఠశాలకు అవసరమగు విద్యా సంబంధిత సదుపాయాలను ఆ పోర్టల్ నందు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్ లలిత కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో జిఎఫ్ఎన్ఎన్, ఉన్నత పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం అమలు చేయాలన్నా. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.



## అబద్దాల కరుణాకర్ రెడ్డికి తిరుపతిలో ఉండే అర్హత లేదు: ఎమ్మెల్యే

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపిరాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌లు కల్తీ నెయ్యిపై నిజాలు ప్రజలకు తెలపడంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులకు భయం పట్టుకుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. ఎన్డీఏ కూటమి కల్తీ నెయ్యిపై నిజాలు చెబుతుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు ఉపయోగించే నెయ్యి కల్తీ జరిగిన మాట నిజమని మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒప్పుకున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. దేవుడు రాయి అన్న కరుణాకర్ రెడ్డి రెండుసార్లు టిటిడి ఛైర్మన్‌గా చేసినా హిందువుల మనోభావాలు దెబ్బతీశాడని ఆయన ఆరోపించారు. శ్రీవారు మంచి బుద్ది కరుణాకర్ రెడ్డికి కలిగించి నిజం త్వరలోనే చెప్పిస్తారన్న నమ్మకం తమకు ఉందన్నారు. అబద్దాల కరుణాకర్ రెడ్డికి పుణ్యక్షేత్ర మైన తిరుపతిలో ఉండే అర్హత లేదని ఆయన చెప్పారు. కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగింది కల్తీ నెయ్యి కాదని నకిలీ నెయ్యి అని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ విమర్శించారు. వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, మచిలీపట్నం పెంపుడు కుక్కల బాగోతాలు త్వరలోనే భయట పడుతాయన్నారు. భగవంతుడంటే భక్తి లేని వారికి పాతకాలు చేయడం పెద్ద లెక్క కాదన్నారు. జగన్మోహన్ రెడ్డి బ్యాచ్ కు భగవంతుని శిక్షతోపాటు చట్టపరమైన శిక్ష తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కార్పోరేటర్ సికె రేవతి, డాక్టర్ వనజ, సుభాషిణి, రాజా రెడ్డి, ఆదం సుధాకర్ రెడ్డి, దూది శివ, తిరుత్తణి వేణుగోపాల్ , ఆముదాల వెంకటేష్, రాజేష్ ఆచ్చారి, పోటుకూరు ఆనంద్, కొండా రాజమోహన్, రమేష్ నాయుడు, హెచ్‌డిఎస్ సభ్యులు భూనపల్లి మునస్వామి, దిలీప్, లచ్చి, భారత్, శిరీష, రాధ పాల్గొన్నారు.



## ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి: డిఆర్ఓ

**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి అనిడిఆర్ఓ మోహన్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక కలెక్టర్‌లోని ప్రత్యేక సమావేశం మందిరంలో పలు రెవిన్యూ అంశాలపై వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ జయ రాజు, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, నగరి ఆర్డీవో అనుపమ, పలమనేర్ ఆర్‌డిఓ భవాని, తదితరులు ఎమ్మార్వోలు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు స్వత్వర పరిష్కారం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్నదని తెలిపారు, అలాగే రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇటీవల రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసిందని తెలిపారు.రీసర్వే టైమ్‌లైన్లు, రీసర్వేకు సంబంధించిన సర్క్యులర్లు, పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ వంటి కీలక అంశాలపై సమీక్షించారుఅలాగే ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు, వెబ్ ల్యాండ్ అడంగల్‌పై సీసీఎల్ఏ సవరించిన సూచనలు, వెబ్‌ల్యాండ్ 2.0లో టెక్స్ట్యువల్ స్పేషియల్ డేటా సవరణలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.1908 నాటి రిజిస్ట్రేషన్ చట్టం కింద ఆంధ్రప్రదేశ్ నిబంధనలకు ఈ క్రింది సవరణల అనుగుణంగా మ్యూటేషన్లపై సూచనలు చేశారు, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ, ప్రజా పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను నాణ్యతతో కూడిన పరిష్కారాలను ప్రజలకు అందించాలని ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలగాలని సూచించారు. ప్రతి అర్జీని నిర్మిత గడువు లోపల ప్రజలకు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది అందరూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన, పారదర్శకమైన సేవలందించాలని సూచించారు. సిసిఎల్ ఆదేశాల మేరకు డెల్గేషన్ ఆఫ్ పవర్స్ జాయింట్ కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను ఆర్డీవోలకు, ఆర్డీవోల దగ్గర ఉన్న అధికారాలను ఎమ్మార్వోలకు బదిలాయించాలని ఈ వర్క్‌షాప్‌లో చర్చించడం జరిగిందని తెలిపారు, వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తు దారునికి సంతృప్తి స్థాయిని పెంచాలని కోరారు. నోషనల్ ఖాతాలు, రెగ్యులర్ ఖాతాలు, చేయాలని తెలిపారు. జీరో ఖాతాలో ఉండకూడదని తెలిపారు. డూప్లికేట్ సర్వే నెంబర్లు తొలగించాలి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 5 వ తేదీన రెండు గ్రామాలలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, డిప్యూటీ కలెక్టర్ పాల్గొన్నారు.





## రూఫ్ టాప్ సోలార్‌పై విస్తృత అవగాహన

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి-సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (పిఎంఎస్ జియంబివై) పథకంలో భాగంగా యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ (యుఎల్ఎ)మోడల్ ద్వారా సోలార్ రూఫ్‌టాప్ అమలు అంశంపై వినియోగదారులకు విస్తృత అవగాహక కల్పిస్తున్నామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హటరీటల్లో నూతన,పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ (ఎంఎన్ఆర్ఇ), ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఎడిబి), నాబార్డ్, ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (నెడ్క్యాప్), ఎపిఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో పిఎం-సూర్య ఘర్ పథకంపై విద్యుత్ పంపిణీ సంస్థల అధికారులు, గుత్తేదారుల్లో అవగాహనను పెంపొందిచేందుకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పిఎం-సూర్యఘర్ పథకం ద్వారా గృహాల్లో స్వచ్ఛ ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా 2024లో కేంద్ర ప్రభుత్వం, ఎంఎన్ఆర్ఇ ద్వారా ప్రారంభించిన జాతీయ రూఫ్ టాప్ సోలార్ పథకం ప్రపంచంలో అతిపెద్ద గృహ రూఫ్ టాప్ సోలార్ పథకంగా ఏర్పాటైందని తెలిపారు. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ద్వారా ఒక కోటి గృహాలకు సోలార్ విద్యుత్తును అందించడమే లక్ష్యంగా భారతదేశ ఇంధన రంగాన్ని ఈ పథకం తీర్చిదిద్దుతోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును పొందేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ మోడల్ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, సంస్థ పరిధిలో 7.48లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగ దారులకు గానూ అందులో 2.07 లక్షల వినియోగదారులకు ఈ పథకం కింద రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేశారన్నారు. అలాగే సోలార్ సిస్టమ్స్ నిర్వహణపై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ఇ సైంటిస్ట్ హిరేన్, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ఎనర్జీ స్పెషలిస్ట్ జిగర్ భట్, హెచ్ కెపిపి కన్సల్టెంట్ సచిన్, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటి) అయూబ్ ఖాన్,డైరెక్టర్ (టెక్నికల్ అండ్ హెచ్ఆర్డి) కె.గురవయ్య,చీఫ్ జనరల్ మేనేజర్లు కె.ఆదిశేషయ్య, ఎం. ఉమాపతి,ఎం.కృష్ణారెడ్డి, జనరల్‌మేనేజర్లు/సూపరింటెండింగ్ ఇంజనీర్లు విజయన్,శ్రీనివాసులు, రమణ, ఇస్మాయిల్ అహ్మద్,శేషాద్రి శేఖర్, రాఘవేంద్రం, మోసెస్,సోమశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.



## సురులు దిగొచ్చిన దివ్య క్షేత్రమే సురుటుపల్లి

### రేపటి నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**బిఎన్ కండ్రిగ మేజర్‌న్యూస్:** సురులు దిగొచ్చిన దివ్య క్షేత్రంగా సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధిగాంచింది. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం అరుణానది తీరాన శ్రీమరగదాంబికా వాల్మీకేశ్వరస్వామి ఆలయం సమస్త భూమండలంలో ఏకైక ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతోంది.పైగా సురులు దిగొచ్చిన ప్రాంతమైనందువల్ల పూర్వంలో సురులపల్లిగా ఉన్న పేరు కాలక్రమంలో సురుటుపల్లిగా మారింది. ప్రధానంగా ప్రతినెల శుక్లపక్షం కృష్ణపక్ష త్రయోదశి తిథిలో సంధ్యాసమయంలో ఈ ఆలయంలో జరిగే ప్రదోషపూజలో పాల్గొని పూజలు నిర్వహిస్తే శనిపీడితులు,ఇతర జన్మ నక్షత్ర,పితృదోష నివృతి అవుతుందని వేద పండితులు చెబుతున్నారు. పైగా ఇక్కడ శయన భంగిమలో ఉన్న శివుడిని దర్శించుకొంటే అనిర్వచనీయమైన అనుభూతి కలగడంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందనుటలో సందేహం లేదు.

**స్థలపురాణం...** విజయనగర సామ్రాజ్య పాలకులైన హరిహర బుక్కరాయలు క్రీ.శ.1344-47 మధ్యకాలంలో శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించినట్టు తెలుస్తోంది.పైగా 1833లో శ్రీకాళహస్తి సంస్థానాధీశులైన రాజావారు జీర్ణోద్ధరణ జరిపినట్లు ఆలయ కుడ్యాలపై లిఖింపబడి ఉంది. 1979లో కంచికామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖర సరస్వతి ఆలయ మహాకుంభాభిషేక కార్యక్రమం కూడా నిర్వహించడంతో రాష్ట్రం నుంచే గాక తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ నుంచి భక్తులు సందర్శిస్తున్నారు. దేవతలంతా ఆనందంతో నృత్యాలు చేశారు. సప్తరుషులు, దేవతలు పరమేశ్వరుణ్ణి కృష్ణ పక్ష త్రయోదశి నాడు దర్శించుకున్నారనే కథనాన్ని శివపురాణం చెబుతోంది.ఇంతటి ప్రాచుర్యం ఉన్న శ్రీపల్లి కొండేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి ఏడవ తేదీ నుంచి 17వ తేదీ వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించనున్నారు.ఇందుకు సంబంధించి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో భక్తులకు కనువిందు చేస్తూ మిరిమిట్లు గొలుపుతున్నాయి.

